ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్
సంప్రదించండి
9010972526

బుధవారం | 21-02- 2024 | సంపుటి: 14 , సంచిక: 320, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada



## త్వరలో రీజనల్ రింగ్ రోడ్డు దక్షిణ భాగం పనులు ప్రారంభం

- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భేటీ
- రాష్ట్రంలోని 15 రాష్ట్రీయ రహదారులను జాతీయ రహదారులుగా అప్ గ్రేడ్ చేయాలని గడ్కరీకి విజ్ఞప్తి

ఢిల్లీ : ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో సీఎం రేవంత రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భేటీ అయ్యారు. తెలంగాణలో జాతీయ రహదారులు అభివృద్ధి, రాష్ట్రీయ రహదారులను జాతీయ రహదారులుగా గుర్తింపుతో సహా పలు కీలక అంశాలపై చర్చించారు. రాష్ట్రంలోని 15 రాష్ట్రీయ రహదారులను జాతీయ రహదారులుగా అప్ గ్రేడ్ చేయాలని గడ్కరీకి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ – శ్రీశైలం ఫోర్ లైన్ ఎలివేటెడ్ కారిడార్, హైదరాబాద్– కల్వకుర్తి రహదారిని నాలుగు వరుసలుగా అభివృద్ధి చేయడం, రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణ భాగం అభివృద్ధి పనులు, హైదరాబాద్– విజయవాడ జాతీయ రహదారిని ఆరువరుసల విస్తరించడంపై గడ్కరీతో చర్చించారు. అంతేకాకుండా సీఆర్ఐఎఫ్ నిధులను పెంచాలని కోరారు. నల్గొండలో ట్రాన్స్ పోర్ట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఏర్పాటు చేయాలని, నల్గొండ పట్టణానికి బైపాస్ రోడ్డు మంజూరు చేయాలని నితిన్ గడ్కరీని ప్రత్యేకంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. మంత్రి విజ్ఞప్తి పట్ల గడ్కరీ సానుకూలంగా స్పందించారు.

**ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా సీఎం రేవంత్ రెడ్డి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన రెండో రోజూ ఫుల్ బిజీగా సాగుతోంది. రాష్ట్రానికి నిధులు రాబట్టడమే లక్ష్యంగా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి, శ్రీధర్ బాబుతో కలిసి కేంద్ర మంత్రులను భేటీ అవుతున్నారు. మధ్యాహ్నం కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయ్యారు. ఈ మీటింగ్ కు రాష్ట్రానికి చెందిన అధికారులను సైతం ఆహ్వానించారు. ప్రధానంగా భారత్ మాలా పథకం కింద రాష్ట్రానికి మంజూరైన రీజినల్ రింగ్ రోడ్ గురించి వీరి మధ్య చర్చ జరిగింది. రాష్ట్రానికి సంబంధించిన ఆరు హైవేలను జాతీయ రహదారులుగా అప్ గ్రేడ్ చేయాలని కోరినట్టు సమాచారం. ఫ్లై ఓవర్ల నిర్మాణంపైనా చర్చ జరిగినట్టు తెలిసింది. గతంలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇదే విషయంలో నితిన్ గడ్కరీతో భేటీ అయ్యారు. ఈ సారి సీఎం రేవంత్ రెడ్డి కూడా చర్చల్లో పాల్గొనడం ప్రాధాన్యతను సంతరించుకున్నది. రాష్ట్రానికి రావాల్సిన రైల్వే ప్రాజెక్టులకు నిధులు, కొత్త ప్రాజెక్టుల గురించి చర్చించేందుకు రైల్వేశాఖ మంత్రి అశ్విన్ శ్రీ వైష్ణవ్ తోనూ సీఎం భేటీ కానున్నారు. అనంతరం కేంద్రం గ్రాంటు తదితర అంశాలపై చర్చించేందుకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తోనూ ముఖ్యమంత్రి, మంత్రుల బృందం భేటీ అవుతుంది.

## జీహెచ్ఎంసీ వార్షిక బడ్జెట్ రూ.8,437 కోట్లు



### జీహెచ్ఎంసీ కౌన్సిల్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మేయర్ విజయలక్ష్మి
### సాధారణ బడ్జెట్ రూ.7937 కోట్లు
### డబుల్ బెడ్ రూం ఇళ్ల కోసం రూ.500 కోట్ల బడ్జెట్ : మేయర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 20 (ప్రజాకలం ప్రతినిధి):** ఆర్థిక సంవత్సరం 2024 –25కి సంబంధించిన బడ్జెట్‌ను జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి ప్రవేశపెట్టారు. రూ.8,437 కోట్ల వార్షిక బడ్జెట్‌ను జీహెచ్ఎంసీ కౌన్సిల్‌లో ఆమె సమర్పించారు. సాధారణ బడ్జెట్ రూ.7937 కోట్లు కాగా డబుల్ బెడ్ రూం ఇళ్ల కోసం రూ.500 కోట్ల బడ్జెట్ కేటాయించినట్టు ఆమె వివరించారు. జీహెచ్ఎంసీ కౌన్సిల్‌లో బడ్జెట్‌పై చర్చ జరిగింది. జీహెచ్ఎంసీ బడ్జెట్ లెక్కలో స్పష్టత కనిపించడం లేదని ఎంఐఎం ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ విమర్శించారు. " రూ.3,646 కోట్లు ఆదాయం చూపిస్తున్నారు. ఇందులో అన్ని ఖర్చులు కలిపి రూ.3,500 కోట్లు అవుతుంది. అన్ని ఖర్చులు పోగా మిగిలిన రూ.450 కోట్ల నిధులతో మాత్రమే జీహెచ్ఎంసీ నడుస్తుందా?" అని ప్రశ్నించారు. జీహెచ్ఎంసీలో ఆదాయం కంటే ఖర్చులు ఎక్కువగా ఉన్నాయని, రూ.3 వేల కోట్లు జీహెచ్ఎంసీకి ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయించాలని డిమాండ్ ఉన్నా రూ.1100 కోట్లు మాత్రమే తక్కువ పెట్టారు. జీహెచ్ఎంసీలో అదనపు ఖర్చుల కోసం ఆదాయ మార్గాలు ఏమైనా ఉన్నాయా అని ప్రశ్నించారు. జీహెచ్ఎంసీ రూ.128 కోట్లు మాత్రమే లోన్స్ రూపంతో తెచ్చే పరిస్థితి ఉందని లెక్కలు

తరువాయి 2వ పేజీలో...

## బీఆర్ఎస్‌తో బీజేపీ పొత్తంటే చెప్పుతో కొట్టండి



### బీజేపీ ఎంపీ బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

**తాండూరులో కేంద్రమంత్రి బీఎల్ వర్మతో కలిసి విజయ సంకల్ప యాత్రను ప్రారంభించిన సంజయ్..**

**హైదరాబాద్, ఫిబ్రవరి 20 (ప్రజాకలం ప్రతినిధి):** కరీంనగర్ బీజేపీ ఎంపీ బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీతో బీజేపీ పొత్తు పెట్టుకుంటుందని ఎవరైనా చెబితే వాళ్లను చెప్పుతో కొట్టండి అంటూ కార్యకర్తలకు, అభిమానులకు సంజయ్ పిలుపునిచ్చారు. తాండూరులో కేంద్రమంత్రి బీఎల్ వర్మతో కలిసి విజయ సంకల్ప యాత్రను ప్రారంభించిన సంజయ్.. ఈ సందర్భంగా మాట్లాడారు. బండి సంజయ్ కామెంట్స్ కు బీజేపీ కార్యకర్తలు తమ చెప్పులను చూపించడం ప్రత్యేకతను సంతరించుకుంది. కేసీఆర్ వి లుచ్చా రాజకీయాలని, ఆయన మాటలు నమ్మవద్దని తెలిపారు. కొంపలు ముంచేందుకే కేసీఆర్ ఢిల్లీకి వెళ్తున్నారని, ఆయనకు అపాయింట్ మెంట్ ఎవరూ ఇవ్వరని చెప్పారు. దేశం అభివృద్ధిలో నడవాలన్నా, దేశంలో పేదరికం అంతరించాలన్నా మరోసారి ప్రధానిగా మోదీని, బీజేపీని 400 పై చిలుకు సీట్ల మెజారిటీతో విజయాన్ని అందించాలని కోరారు. బతికున్నంత వరకు హిందుత్వం, ధర్మరక్షణ కోసం పోరాడుతూనే ఉంటానని చెప్పిన సంజయ్.. . హిందుత్వం మాట్లాడలేని నాడు రాజకీయాల నుండి తప్పుకుంటానని చెప్పారు.

## రెగ్యూలర్ సర్వీసులను తగ్గించినం



### టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్

- కొంత అసౌకర్యం కలిగే చాన్స్ ఉంది
- జనరల్ ప్యాసింజర్లు సహకరించాలి

**హైదరాబాద్, ఫిబ్రవరి 20 (ప్రజాకలం ప్రతినిధి):** టీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ట్విట్టర్ వేదికగా జనరల్ ప్యాసింజర్లకు రిక్వెస్ట్ చేశారు. 'తెలంగాణ కుంభమేళాగా ప్రాచుర్యం పొందిన మేడారం సమ్మక్క, సారలమ్మ మహా జాతరకు తరలివచ్చే భక్తజన సౌకర్యార్థం 6 వేల ప్రత్యేక బస్సులను టీఎస్ ఆర్టీసీ నడుపుతోంది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి బస్సులు ఇప్పటికే మేడారానికి వెళ్లాయి. ముఖ్యంగా భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ఉమ్మడి వరంగల్, ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో 51 క్యాంపులను ఏర్పాటు చేసి.. అక్కడి నుంచి ఈ ప్రత్యేక బస్సులను మేడారానికి నడుపుతున్నం. జాతరకు మహాలక్ష్మి పథకం అమలు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు భక్తులకు అసౌకర్యం కలగకుండా యాజమాన్యం అన్ని చర్యలు తీసుకుంటోంది. భక్తులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు 6 వేల బస్సులను మేడారం జాతరకు తిప్పుతున్నందున.. రెగ్యూలర్ సర్వీసులను తగ్గించాం. దీంతో సాధారణ ప్రయాణీకులకు కొంత అసౌకర్యం కలిగే అవకాశం ఉంది. జాతర సమయంలో భక్తులకు, ఆర్టీసీ సిబ్బందికి పెద్ద మనసుతో సహకరించాలి' అని సజ్జనార్ సాధారాణ ప్రయాణికులకు విజ్ఞప్తి చేశారు.

## ఫిబ్రవరి 24న తెలంగాణకు అమిత్ షా



**హైదరాబాద్, ఫిబ్రవరి 20 (ప్రజాకలం ప్రతినిధి):** కేంద్ర హెూం మంత్రి అమిత్ షా తెలంగాణ టూర్ ఖారారైంది. 2024 ఫిబ్రవరి 24వ తేదీన హైదరాబాద్ కు రానున్నారు అమిత్ షా. పార్లమెంట్ ఎన్నికల వేళ తెలంగాణ బీజేపీ నిర్వహిస్తున్న విజయ సంకల్ప యాత్రలో అమిత్ షా పాల్గొననున్నారు. గతేడాది డిసెంబర్ 28న తెలంగాణకు వచ్చిన అమిత్ షా.. 35శాతం ఓట్లు.. పది ఎంపీ స్థానాలు గెలవాలని తెలంగాణ నాయకత్వానికి టార్గెట్ ఇచ్చారు. లోక్ సభ ఎన్నికల వేళ పార్టీ ముఖ్య నేతలంతా ఐక్యంగా ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. రాష్ట్రాన్ని 5 క్లస్టర్‌గా విభజించి బీజేపీ నేతలు రథయాత్రలో పాల్గొంటున్నారు. తాజాగా ఈ రథయాత్రలో పాల్గొనేందుకు అమిత్ షా తెలంగాణలో పర్యటించబోతున్నారు. కేంద్రంలో మూడోసారి అధికారంలో వచ్చేందుకు బీజేపీ ప్రయత్నాలు చేస్తుంది. ఈ క్రమంలో తెలంగాణలో పది సీట్లు గెలవాలని తద్వారా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి రావాలని పార్టీ అధిష్టానం భావిస్తోంది.

## 600 కేజీల డ్రగ్స్ సీజ్..

**వాటి విలువ రూ.1,100 కోట్లు**



### ఈ ఘటనలో ముగ్గురు అరెస్టు.. పలు సెక్షన్ల కింద కేసులు నమోదు..

పుణె: మహారాష్ట్రలోని పుణెలో భారీ స్థాయిలో డ్రగ్స్ బయటపడటం తీవ్ర కలకలం రేపింది. రూ.1,100 కోట్ల విలువ చేసే 600 కిలోల మెఫెడ్రోన్‌ను సీజ్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనలో ముగ్గురిని అరెస్టు చేసి వారిపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కేసు వివరాలను పుణె నగర పోలీస్ కమిషనర్ అమితేష్ కుమార్ వెల్లడించారు. "ఆదివారం ముగ్గురు వ్యక్తుల్ని అరెస్టు చేశాం. వారి నుంచి రూ.3.85 కోట్లు విలువైన 1.75 కిలోల మెఫెడ్రోన్‌ను సీజ్ చేశాం. దర్యాప్తులో భాగంగా రెండు గోదాముల్లో 55 కిలోల మెఫెడ్రోన్‌ను గుర్తించాం. అనంతరం జరిగిన దర్యాప్తులో సేకరించిన సమాచారం ఆధారంగా ఆపరేషన్ చేపట్టి కుర్కుంభ్ ఎంఐడీసీ ప్రాంతంలో 550 కిలోల మెఫెడ్రోన్‌ను సీజ్ చేశాం. ఇప్పటివరకు మొత్తంగా 600 కిలోలకు పైగా స్వాధీనం చేసుకున్నాం. ఈ డ్రగ్స్ విలువ దాదాపు రూ.1,100 కోట్లు ఉంటుందని అంచనా. ఈ కేసులో వివిధ కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోంది. పోలీసు బృందాలు ఇతర ఏజెన్సీలతో కలిసి సమన్వయం చేసుకొని పని చేస్తున్నాయి" అని వివరించారు.

ఈ కేసులో అరెస్టు చేసిన నిందితుల గురించి ప్రశ్నించగా.. వారు ప్రాథమికంగా కొరియర్ బాయ్స్‌గా పని చేస్తున్నారని, కొన్ని నేరాలకు సంబంధించిన కేసులు నమోదైనట్లు కమిషనర్ వెల్లడించారు. ఈ కేసు ప్రాథమిక దశలో ఉన్నందున తదుపరి వివరాలు వెల్లడించేందుకు నిరాకరించారు. ఈ వ్యవహారంతో లలిత్ పాటిల్‌కు ఏమైనా సంబంధం ఉందా? అని అడగ్గా.. ఇప్పటివరకు అలాంటి కోణం ఏదీ వెలుగులోకి రాలేదన్నారు. గతేడాది నాసిక్‌లోని మాదక ద్రవ్యాల తయారీ కేంద్రంపై ముంబయి పోలీసులు రెండు నెలల పాటు ఆపరేషన్ చేపట్టి రూ.300 కోట్ల విలువైన మెఫెడ్రోన్‌ను సీజ్ చేసిన ఘటన అప్పట్లో కలకలం రేపింది. ఈ కేసులో ప్రధాన సూత్రధారిగా ఉన్న వ్యక్తే లలిత్ పాటిల్. పుణె ప్రభుత్వ ఆస్పత్రి నుంచి తప్పించుకొని పారిపోగా ఆ తర్వాత పోలీసులు అతడిని అరెస్టు చేశారు.

## కృష్ణా కొత్త ట్రిబ్యునల్ పై సుప్రీంలో ఏపీ పిటిషన్

### విచారణను ఏప్రిల్ 30కి వాయిదా



న్యూఢిల్లీ :కృష్ణా జలాల పంపిణీపై కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలని కేంద్రం రిలీజ్ చేసిన గెజిట్ ను సుప్రీంకోర్టులో సవాల్ చేసింది ఏపీ ప్రభుత్వం. పిటిషన్ ను విచారణ జరిపిన జస్టిస్ అభయ్ ఒకా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ధర్మాసనం కేసు విచారణను ఏప్రిల్ 30కి వాయిదా వేసింది. ఏపీ విభజన తర్వాత ఉమ్మడి రాష్ట్రానికి ముందు నుంచి ఉన్న 811 టీఎంసీల నీటిని ఏపీ, తెలంగాణ పంచుకున్నాయి. ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు పంపిణీ చేశారు. ఇది తాత్కాలిక పంపిణీ మాత్రమే. ఆ తర్వాత విభజన చట్టం కింద నీటి పంపకాలపై కేంద్రం కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డును ఏర్పాటు చేసింది. ఈ బోర్డే కృష్ణనది నీటిని రెండు రాష్ట్రాలకు పంచుతోంది. అయితే కొత్తగా నీటి పంపకాలు చేపట్టాలని తెలంగాణ కేంద్రాన్ని కోరింది. గతంలో వెలువరించిన తీర్పుల సమయంలో తెలంగాణలేదు కాబట్టి.. తెలంగాణ వాదన వినేలా కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలని వాదించింది. అందుకోసం కొత్తగా ట్రిబ్యునల్ వేయాలని 2014లో కేంద్రానికి లేఖ రాసింది. లేదంటే ఉన్న ట్రిబ్యునలే కొత్తగా నీటి పంపకాలు చేయాలని డిమాండ్ చేసింది. ప్రస్తుతం తెలంగాణ డిమాండ్ ను అంగీకరించిన కేంద్రం.. కొత్త ట్రిబ్యానల్ ఏర్పాటు చేసింది. దీంతో రెండు తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా నది జలాల పున:పంపిణీ 2023 అక్టోబర్ లో కేంద్రం జారీ చేసిన గెజిట్ రిలీజ్ చేసింది. దీనిని వ్యతిరేకించిన ఏపీ సర్కార్ కృష్ణా ట్రిబ్యునల్–2 టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ (టీవోఆర్) అంశంపై ముందుకు వెళ్లకుండా స్టే ఇవ్వాలంటూ అప్లికేషన్ ఫైల్ చేసింది.

# జీహెచ్ఎంసీ వార్షిక బడ్జెట్

# రూ.8,437 కోట్లు



మొదటి పేజీ తరువాయి...

చెప్తున్నాయని వెమ్మెల్యే మాజీద్ హుస్సేన్ ప్రస్తావించారు. "జీహెచ్ఎంసీ బడ్జెట్ పుస్తకం అనేది లెక్కల కోసం మాత్రమేనా?. రూ.6 వేల కోట్ల లోన్ బకాయిలు ఉన్నాయి వాటి పరిస్థితి ఏంటి?. అప్పులు, లోన్స్ చూశా క జీహెచ్ఎంసీ పటిష్ఠంగా ఉందని ఎలా నమ్మాలి. ఆయా డివిజన్లకు 11వందల కోట్ల బిల్లులు చెల్లించాల్సి ఉంది" అని మ్మెల్యే మాజీద్ హుస్సేన్ అన్నారు. **నిర్లక్ష్యపు అధికారులపై చర్యలకు సిద్ధం...** నిర్లక్ష్యంగా ఉన్న అధికారుల చర్యలు తీసుకునేందుకు జీహెచ్ఎంసీ సిద్ధమైంది. వివరాలు సేకరించాలని మేయర్ విజయలక్ష్మి నిర్ణయం తీసుకున్నారు. ఎక్కువకాలం పనిచేస్తున్న, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న వారి లెక్కలు తయారు చేయాలని మేయర్ ఆదేశించారు. లిస్ట్ రెడీ అయ్యాక ప్రభుత్వానికి అందించాలని లేదా ఇతర శాఖలకు పంపాలని జీహెచ్ఎంసీ యోచిస్తోంది. మరోవైపు జీహెచ్ఎంసీలో పని చేస్తున్న 45 మంది రిటైర్డ్ ఉద్యోగులను తొలగిస్తూ కౌన్సిల్ తీర్మానం చేసింది. కార్పొరేటర్లకు, ప్రజాసమస్యలపై రెస్పాన్స్ అవ్వని ఆఫీసర్స్‌ను బదిలీ చేస్తూ ఈ తీర్మానం చేసింది.

## సోనియా ఏకగ్రీవ ఎన్నిక.. తొలిసారి రాజ్యసభకు

న్యూఢిల్లీ : కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ రాజస్థాన్ నుండి రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోనియాతో పాటు బీజేపీ నేతలు చున్నిలాల్ గరాసియా, మదన్ రాథోడ్ కూడా రాజస్థాన్ నుంచి ఎగువ సభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ విషయాన్ని జైపూర్ అసెంబ్లీ కార్యదర్శి మహావీర్ ప్రసాద్ శర్మ తెలిపారు. రాజ్యసభ నామినేషన్ల ఉపసంహరణకు మంగళవారం చివరి రోజు కావడంతో బరిలో మరెవరు లేకపోవడంతో ఈ ముగ్గురు నేతలు ఏకగ్రీవంగా రాజ్యసభకు ఎన్నికైనట్లు అధికారి తెలిపారు. రాజస్థాన్‌లో 10 రాజ్యసభ స్థానాలు ఉన్నాయి. ఫలితాల తర్వాత కాంగ్రెస్‌కు ఆరుగురు, బీజేపీకి నలుగురు సభ్యులు ఉన్నారు. గాంధీ కుటుంబం నుంచి రాజ్యసభకు ఎన్నికైన రెండో నాయకురాలు సోనియా గాంధీ కావడం విశేషం. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 1964 ఆగస్టు నుండి 1967 ఫిబ్రవరి వరకు ఎగువ సభలో సభ్యురాలిగా ఉన్నారు. ప్రస్తుతం రాయ్‌బరేలీ లోక్‌సభ స్థానం నుంచి సోనియా గాంధీ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మరోవైపు తెలంగాణలోనూ రాజ్యసభ సభ్యుల ఎన్నిక ఏకగ్రీవమైంది. తెలంగాణ నుంచి మూడు స్థానాలకు ముగ్గురే బరిలో ఉండటంతో ఎన్నిక ఏకగ్రీవమైనట్లుగా రిటర్నింగ్ అధికారులు వెల్లడించారు. మూడు స్థానాల్లో కాంగ్రెస్ నుంచి రేణుకా చౌదరి, అనిల్ కుమార్ యాదవ్, బీఆర్ఎస్ అభ్యర్థి వద్దిరాజు రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# సంత్ సేవాలాల్ భవన నిర్మాణం ఎన్నారై కి అప్పగింత

## - నిధులు మంజూరు కి మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి హామీ

పాలేరు ఫిబ్రవరి 20(ప్రజా కలం న్యూస్) : కూసుమంచి మండల కేంద్రం లోని మంత్రి క్యాంప్ కార్యాలయం ఎదురుగా స్థలంలో శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ భవన నిర్మాణానికి శ్రీకారం జరిగింది. సుమారు 10 గుంటల విస్తీర్ణములో లక్షలాది రూపాయల వ్యయంతో నిర్మించనున్నటువంటి పనుల బాధ్యతను మండలంలోని గోరీలపాడు తండాకు చెందిన ఎన్నారై ( అమెరికా) బానోతు కోట్య నాయక్ కు అప్పగించారు. ఈ భవనంలో సభలు ఇతర శుభకార్యాలు జరుపుకునేందుకు విశాలమైన మీటింగ్ హాలు ఉంటుంది. శ్రీ సంతు సేవాలాల్ 285 వ జయంతిని పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో భవన నిర్మాణానికి ఎన్నారై కోట్యనాయక్ తో పాటు మండల గిరిజన పెద్దలు నాయకులు నిర్ణయించారు. ఈ నిర్ణయం మండల గిరిజన ప్రజల్లో హర్షధ్వనాలు వినిపించాయి. ఎన్నారై కోట్య నాయక్ శ్రీ సంతు సేవాలాల్ గిరిజన మహారాజు కమిటీల ఏర్పాటు పనులను అప్పగిస్తూ మండల గిరిజన




ప్రజలు ఏకగ్రీవ తీర్మానం చేసినారు. ఈ సందర్భంగా కోట్య నాయక్ మాట్లాడుతూ... సేవాలాల్ మహారాజ్ భవన నిర్మాణం పూర్తి అయ్యేంతవరకు గిరిజన ప్రజలందరూ తమ వంతు బాధ్యతగా సహకరించాలని ఆయన కోరారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తనపై ఉంచిన బాధ్యతను శక్తి వంచన లేకుండా నెరవేరుస్తానని వచ్చే సంవత్సరం వరకు నిర్మాణం పూర్తవుతుందని అందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, అదేవిధంగా ఆలయం వద్ద పేద గిరిజన జంటలకు జరిగే సామూహిక వివాహాలు జరుపుకోవచ్చని, తన వంతుగా ఆర్థిక సహాయం అందజేస్తానని కోట్యా నాయక్ ప్రతిజ్ఞ చేశారు.

**నిధుల హామీకి మంత్రి పొంగిలేటి హామీ**

బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ అని, హిందూ ధర్మం గొప్పతనాన్ని బంజారాలకు తెలిపిన గొప్ప మహనీయుడని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జ్ఞాపకార్థం నిర్మించి తలపెట్టిన భవన నిర్మాణం రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, గిరిజనుల అభ్యున్నతి కోసం ఎనలేనిదని ఆయన ప్రతి ఒక్కరి గుండెల్లో చిరస్మరణీయుడు అని అన్నారు. మహారాజ్ భవన నిర్మాణానికి కృషి చేస్తానని, నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. రానున్న సంవత్సర కాలంలో భవన నిర్మాణం పూర్తి జరుగుతుందని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## కియా కారును ప్రారంభించిన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయిదయానంద్



తల్లాడ ఫిబ్రవరి 20( ప్రజాకలం న్యూస్) : తల్లాడ పట్టణానికి చెందిన అనుమల కృష్ణ నూతనంగా కియా కారును కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా మంగళవారం సత్తుపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ నూతన కారును ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులిద్దరూ కారులో కొద్దిసేపు ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు బొడ్డు వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డు రామ్ లక్ష్మణ్, పోలేపల్లి నాగేశ్వరావు, మొక్క బసవయ్య, రావుల గోపి గౌడ్, సమ్మెట రామకృష్ణ, మొక్క సత్యనారాయణ, పాల్గొన్నారు.

## జక్కంపూడిని పరామర్శించిన ఉద్యమ నాయకులు బొడ్డు వెంకటేశ్వరరావు



తల్లాడ ఫిబ్రవరి 20( ప్రజాకలంన్యూస్) : తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తిని తెలంగాణ ఉద్యమ నాయకులు బొడ్డు వెంకటేశ్వరరావు మంగళవారం పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురై హాస్పిటల్ నుంచి ఇంటికి వచ్చిన ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాజకీయాల్లో ఎంతో సుదీర్ఘ అనుభవం ఉన్న జక్కంపూడి కృష్ణమూర్తి మరలా నిండు ఆరోగ్యంతో ప్రజా జీవితంలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు బొడ్డు రామ్ లక్ష్మణ్, అనుమోలు కృష్ణ, పోలేపల్లి నాగేశ్వరరావు, మొక్క బసవయ్య, రావుల గోపి గౌడ్, సమ్మెట రామకృష్ణ, మొక్క సత్యనారాయణ ఉన్నారు.

## కోల్డ్ స్టోరేజ్ ప్రారంభానికి హాజరుకావాలని ఆహ్వాన పత్రిక అందజేత

తల్లాడ ఫిబ్రవరి 20( ప్రజాకలంన్యూస్) : తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన భద్రాద్రి కోల్డ్ స్టోరేజ్ ప్రారంభానికి హాజరు కావాలని అన్నారుగూడెం కాంగ్రెస్ నాయకులు మంగళవారం సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయిదయానంద్ లకు ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా స్టోరేజ్ నిర్వాహకులు చావా శ్రీనివాసరావుతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్, పొన్నం కృష్ణయ్య, మారెళ్ళ మల్లికార్జునరావు వారికి ఆహ్వానాన్ని అందించారు. ఈనెల 22వ తేదీన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా నూతన కోల్డ్ స్టోరేజ్ ను ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పలువురు నాయకులు ఉన్నారు.



# ఎన్ హెచ్ఎం స్కీంలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలను పర్మనెంట్ చేయాలి

## - ఆశా కార్యకర్తలకు కనీస వేతనాలు అమలు చేయాలి

## -ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ




**ప్రజాకలం/ కుత్బుల్లాపూర్**

నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్హెచ్ఎం) స్కీం ద్వారా కిందిస్థాయి పీహెచ్సీలు, యూపీహెచ్ సిల్లో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నటువంటి రెండవ ఎఎన్ఎం సర్వీసులను క్రమబద్ధీకరించాలని, ఆశా వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఎన్ హెచ్ఎం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ మేడ్చల్ జిల్లా జనరల్ బాడీ సమావేశం షాపూర్ నగర్ లోని ఏఐటియుసి కార్యాలయం పొట్లూరి నాగేశ్వరరావు భవన్ నందు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది.


ఈ సందర్భంగా ఎం నరసింహ మాట్లాడుతూ... రెండవ ఏఎన్ఎంలకు గతంలో అధికారులు ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యోగ భద్రత కల్పించి, పిఆర్సి ఏరియాస్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆశా సిబ్బంది ప్రతినిత్యం ప్రజల మధ్యలో తిరుగుతూ ప్రజల ఆరోగ్యంపై దృష్టి పెట్టి వారి సమస్యలను వెంటనే ఉండి పరిష్కారం చేస్తున్న కార్యకర్తలకు ప్రభుత్వాలు కనీస వేతనాలు అమలు చేయకుండా శ్రమ దోపిడీకి గురిచేయుచున్నారని తెలిపారు. ఆశ కార్యకర్తలకు కనీస వేతనం 26వేల రూపాయలు చెల్లించాలని అనేక సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న ప్రభుత్వాలు పెడచెవిన పెడుతున్నారని విమర్శించారు. భవిష్యత్తులో ఆశలకు కనీస వేతనాలు అమలు అయ్యేవరకు ఏఐటీయూసీ అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. రెండవ ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలపై అధికారుల వేధింపులు అరికట్టాలని లేని పక్షంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో వారిపై పోరాటాలు నిర్వహించనున్నట్లు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో రెండవ ఏఎన్ఎంల యూనియన్ నాయకురాలు ఏ గుణవతి, రాజేశ్వరి, పద్మ, స్రవంతి, ఆశ నాయకురాలు మౌనిక, సరళ, స్వరూప, రవళి, త్రివేణి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ కార్మికులపై హెల్త్ ఆఫీసర్ దాడి ఆమానుషం: ఏఐటీయూసీ

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

పారిశుద్ధ కార్మికులపై హెల్త్ ఆఫీసర్ దాడి అమానుషమని ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే సామి, వి. శ్రీనివాసులు మాట్లాడుతూ... పరిశుద్ధ కార్మికులను దుర్భాషలాడుతూ కొట్టడం దారుణమని ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటే కార్మికులు ఎలా పనిచేస్తారని ప్రశ్నించారు. మహిళలను చూడకుండా కొట్టడం, తిట్టడం సరైన పద్ధతి కాదని పద్ధతి మార్చుకోవాలని ఇలాంటి అధికారులు వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. నిత్యం నగరాన్ని శుభ్రం చేస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న ఉద్యోగులను తిట్టడం దారుణం అన్నారు. పై అధికారులు వెంటనే అధికారి పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు కే. స్వామి, జిల్లా కార్యదర్శి వి శ్రీనివాస్, కుత్బుల్లాపూర్ నియోజక వర్గ అధ్యక్షులు ఉజ్జిని హరినాథ్, పారిశుధ్య కార్మికులు పీటర్, జ్యోతి, నర్సింలు పాల్గొన్నారు.



## ఇదేం చిల్లర పనులు అంకుల్

జగిత్యాల : నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పై వెలసిన పోస్టర్లు జగిత్యాల జిల్లాలో సంచలనం సృష్టిస్తున్నాయి. అయనకు టికెట్ ఇవ్వొద్దంటూ బీజేపీ అసమ్మతి నేతలు. మెట్పల్లి, కోరుట్లలో కరపత్రాలు పంపిణీ చేసిన విషయం తెలిసిందే. మెట్పల్లి, కోరుట్లలో న్యూస్ పేపర్ లలో కరపత్రాలను న్యూస్ పేపర్ లో పెట్టి పంచారు. నలుగురు వ్యక్తుల పేర్లతో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కి టికెట్ ఇవ్వొద్దంటూ పేర్కొంటూనే హాట్ కామెంట్స్ చేసారు. "కండ్లకు పెట్టుకున్న కూలింగ్ అద్దాలు తియ్యడు ప్రజలను చూడడు... కారు నుంచి దిగడు ప్రజలతో మాట్లాడడు, ఇంత అహంకారి... నియంత ధర్మపురి అరవింద్ నిజామాబాద్ ఎంపీ గా వద్దు" అని ఆ కరపత్రాల్లో పొందుపరిచి పంచిన కర పత్రాలు జగిత్యాల లో కలకలం రేపుతోంది...మరోవైపు,మ్మెల్సీ జీవన్ రెడ్డి పై ఎంపీ ధర్మపురి అర్వింద్ కౌంటర్ సెటైర్లు వేశారు. తనకు వ్యతిరేకంగా వచ్చిన కరపత్రాలు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చేపించారని ఆరోపించారు.

ఇవేం పనులు అంకుల్ అంటూ కామెంట్ చేశారు. తన తండ్రి స్నేహితుడైన జీవన్ రెడ్డి తనకు తండ్రి సమానులని ఆయన కలిసిన ప్రతిసారి ఆశీర్వాదం తీసుకునేవాడినని చెప్పారు. దానిలో మీకు అహంకారం ఎక్కడ కనబడిందని ప్రశ్నించారు. కండ్లకు కూలింగ్ ఉంటదని కళ్ళద్దాలు పెట్టుకుంటానని తెలిపారు.



## బీసీ కులగణనతో బిజెపి కుళ్లు బయటపడింది: ఎన్ఎస్ యుఐ

**ప్రజాకలం/ కుత్బుల్లాపూర్**

Nsui రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదం సృజన్ కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ మాజీ ఎమ్మెల్యే ఎన్ వివిఎస్ఎస్ ప్రభాకర్ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈమేరకు గాంధీ భవన్ లో ఎన్ఎస్ యుఐ విద్యార్థులు సమావేశం అయ్యారు. NSUI రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదం సృజన్ కుమార్ మాట్లాడుతూ... బెంగాల్ టైగర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షిపై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని తీవ్రంగా హెచ్చరించారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బీసీ కులగణనా సందర్భంగా బీసీ అయిన బొంతు రామ్మోహన్ కాంగ్రెస్లో దీపా దాస్ మున్షి ఆధ్వర్యంలో చేర్చుకోవడం గాంధీభవన్లో చేసుకున్న సంబరాలను జీర్ణించుకోలేక కాంగ్రెస్ చేస్తున్న ప్రజా పాలనలో బీసీల అభివృద్ధిని తట్టుకోలేక పోవడమే కాక బీసీల వ్యతిరేకులని బిజెపి నిరూపించుకుందన్నారు. దీపాదాస్ మున్షీపై బిజెపి వాళ్లు చేస్తున్న అసత్య ప్రచారాలను మానుకోవాలని తెలుపుతూ లేకపోతే హైరాబాద్ రోడ్లపై తిరగనీయమని హెచ్చరిస్తూ Nvss ప్రభాకర్ దిష్టి బొమ్మ దగ్నం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యుఐ రాష్ట్ర కార్యదర్శి గొల్ల జాన్, ఎన్ ఎస్ యుఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం దిశగా అందరం కృషి చేద్దాం: బొంతు రామ్మోహన్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్


రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం దిశగా అందరం కృషి చేద్దామని GHMC మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని ఆయన



మర్యాదపూర్వకంగా కలిసి రానున్న పార్లమెంటరీ ఎన్నికల్లో మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించే దిశలో అవలంబించాల్సిన సూచనలు గురించి చర్చించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విమర్శలకు వెళ్లకుండా వినయంగా మనం పని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ఆ దిశగా ప్రజలకు ప్రభుత్వానికి మధ్యగా వారధిగా పని చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు శ్రావణ్ కుమార్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవిజె జేమ్స్, యువజన నాయకుడు హనుమంతు,131 డివిజన్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చెక్కు అందజేత

వలిగొండ ఫిబ్రవరి 20 ప్రజా కలం: మండల పరిధిలోని వెలువర్తి గ్రామానికి చెందిన పరకాల స్వామి గౌడ్ ఇటీవల తాటి చెట్టు ఎక్కే క్రమంలో మోకుజారి కింద పడడంతో వారికి వైద్య ఖర్చుల నిమిత్తం తాడి కార్పొరేషన్ నుండి మంజూరైన 15000 రూపాయల చెక్కును బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి యాదయ్య మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాగిరు కిష్టయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య,వలిగొండ మండల కోశాధికారి పలుసం స్వామి, గ్రామ నాయకులు పరకాల వెంకటేశం,గుండు శేఖర్, పరకాల దశరథ,తదితరులు పాల్గొన్నారు.



### మున్సిపల్ గ్రామపంచాయతీ కార్మికులకు

## వెంటనే జీతాలు చెల్లించాలి

### - బిఎస్‌పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుప్పాల లింబాద్రి సీఎంకు విజ్ఞప్తి



మెట్ పల్లి, ఫిబ్రవరి 20 (ప్రజాకలం ప్రతినిధి) :మున్సిపల్ గ్రామపంచాయతీ కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలని బి ఎస్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుప్పాల లింబాద్రి సీఎంకు విజ్ఞప్తి చేశారు. మెట్పల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలో, గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్య కార్మికులకు గత రెండు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని కార్మికులు రేక్కాడితే డొక్కాడని పరిస్థితుల్లో ఉన్నారని తెలిపారు. ముఖ్యమంత్రి వెంటనే చొరవ తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కార్మికులకు జీతాలు ఇవ్వాలని కోరారు. సకాలంలో వేతనాలు చెల్లించకపోతే బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

# మిషన్ భగీరథ నీళ్లు ఇప్పించండి.. సారూ..

### 5 రోజుల నుండి నీళ్లు లేక ఇందిరా నగర్ కాలనీవాసుల కటకట

మెట్ పల్లి, ఫిబ్రవరి 20 (ప్రజాకలం ప్రతినిధి) : ఇందిరానగర్ లో పది రోజుల నుంచి కాలనీకి మిషన్ భగీరథ వాటర్ రాక కొన్ని కుటుంబాలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని ఐదు రోజుల క్రితం భగీరథ మిషన్ రిపేరు ఉందని చెప్పి రిపేర్ అయిన తర్వాత కూడా అదే పరిస్థితి ఏర్పడదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క మిషన్ భగీరథ అధికారి గాని మున్సిపల్ అధికారులు గాని ఇంద్ర నగర్ కాలనీ వచ్చి నీటి పరిస్థితులు చూడడడం లేదని, కాలనీలో బోరింగులు గాని నీటి బావులు గాని లేక చాలా కుటుంబాలు ఉన్నాయని వాపోయారు. మిషన్ భగీరథ వాటర్ మీదనే ఆధారపడ్డ కుటుంబాలు చాలా ఉన్నాయని, ఇలాంటి పరిస్థితులు ఎన్ని రోజులు ఎదురుకోవడం అని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వేసవి కాలంలో వాటర్ రాక మా కాలనీవాసులు పనులకు వెళ్లడం కూడా కష్టమవుతుందని, మున్సిపల్ కమిషనర్ ఈ పరిస్థితిని గమనించి మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడి తొందరగా న్యాయం చేయగలరని కోరారు. ఈ మేరకు కమిషనర్ కు ఒక వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో గోరుమంతుల సురేందర్, నీరటి చిన్న నర్సయ్య, అచ్చ లింగం, పసుల శివ,నిరేటి రాధ, నిరటి రాజేశ్వరి, సోమిడి రాజు, గంగ నర్సు, కాలనీవాసులు పాల్గొన్నారు.





## కేజీవిపి పాఠశాల బాలికలకు రక్త పరీక్షలు



కాల్వ శ్రీరాంపూర్,ఫిబ్రవరి 20:(ప్రజా కలం ప్రతినిధి)వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమ వైద్య సిబ్బందిచే అనీమియా ముక్త్ తెలంగాణ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో 8,9,10వ తరగతి విద్యార్థులతో పాటు,జూనియర్ కళాశాల బాలికలకు రక్తహీనతను గమనించి హిమోగ్లోబిన్ రక్త పరీక్షలు నిర్వహించరు.ఇందులో రక్త హీనత గల విద్యార్థులకు తగు సూచనలతో పాటు సరైన పౌష్టికాహారం తీసుకోవడం రక్తహీనత బారిన పడకుండా ఆకుకూరలు,పండ్లు,తీసుకోవాలని రక్త హీనత నివారణ గురించి అవగాహన కల్పిస్తూ చికిత్స లో భాగంగా ఐరన్ మాత్రలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్.బి.యస్.కే.వైద్యాధికారులు డాక్టర్.చక్రధర్,ఎఎన్ఎం స్వప్న,ఫార్మాసిస్ట్ సౌజన్య,పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి,కేజివిపి ఎఎన్ఎం.రజిత సిబ్బంది పాల్గొన్నారు.

## సీనియర్ సిటీజేన్స్ సమాజ మార్గదర్శకులు

### విస్మరించేవారు శిక్షార్హులే.. - మెట్ పల్లి ఆర్డీవో నక్క శ్రీనివాస్

మెట్ పల్లి, ఫిబ్రవరి 20 (ప్రజాకలం ప్రతినిధి) : ఫిబ్రవరి 20: సీనియర్ సిటీజేన్స్ సమాజ మార్గదర్శకులని, వయోవృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ భద్రత కల్పించాల్సిన బాధ్యత పిల్లలదేనని,వారిని విస్మరించేవారు శిక్షార్హులేనని మెట్ పల్లి ఆర్డీవో నక్క శ్రీనివాస్ అన్నారు.మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో మెట్ పల్లి ఆర్డీవో గా నక్క శ్రీనివాస్ పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శ్రీనివాస్ కు పుష్పగుచ్చం లు అందించి,సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.సీనియర్ సిటీజేన్స్ 2024 డైరీ అందజేశారు.అనంతరం ఆర్డీవో సీనియర్ సిటీజేన్స్ పిలుపు పుస్తకాలను ఆవిష్కరించారు. అనంతరం మెట్ పల్లి డివిజన్ శాఖ ముద్రించిన 2024 సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్ అస్సోసియేషన్స్ క్యాలెండర్ల ను ఆర్డీవో శ్రీనివాస్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ వయోవృద్ధుల కు రాష్ట్ర,జిల్లాల వ్యాప్తంగా సేవలు అందిస్తున్న రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ ను,మెట్ పల్లి డివిజన్ సీనియర్ సిటీజేన్స్ అధ్యక్ష,కార్యదర్శులు ఒజ్జెల బుచ్చి రెడ్డి, సౌడాల కమలాకర్ ను అభినందించారు. వయోవృద్ధుల ఫిర్యాదుల కోసం ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ 14567 ఉందని వారిని నిరాదరిస్తున్న, వేధిస్తున్న వారిపై ఫిర్యాదులు చేయవచ్చన్నారు. వేధింపులకు గురి చేసిన వారికి వయోవృద్ధుల సంరక్షణ చట్టం 2007 ప్రకారం 3 నెలల వరకు జైలు శిక్ష విధించే వీలుందన్నారు. అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ ఆదర్శ తహసీల్దార్ గా జగిత్యాల జిల్లాలో పలు మండలాల్లో పని చేసి ఆదర్శ తహసీల్దార్ గా పేరు గాంచి,సిరిసిల్ల జిల్లా డి.ఆర్ డి.ఓ అధికారిగా పనిచేసిన నక్క శ్రీనివాస్ మెట్ పల్లి ఆర్డీవో గా రావడంతో మెట్ పల్లి డివిజన్ ప్రజలకు చాలా మేలు జరుగుతున్నదని



కొనియాడారు.. మెట్ పల్లి డివిజన్ లో సీనియర్ సిటీజన్స్ అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి ల ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు వయోధికులకు సేవలు అందిస్తున్నారని, ఎవరైనా వయోవృద్ధ తల్లిదండ్రులు తమ సమస్యల పరిష్కారం కోసం వారు తోడ్పాటు నిస్తారని, గతంలో డివిజన్ లో పరిష్కారం అయిన కేసులను వివరించారు. తమ రాష్ట్ర అసోసియేషన్ ప్రభుత్వం గుర్తింపు పొందిందని,ఇటీవల వయోవృద్ధుల సంరక్షణ చట్టం 2007 నియమావళి 2011 లో 2019 లో కేంద్రం చేసిన సవరణలను పార్లమెంట్ లో పెట్టి ఆమోదింపజేయాలని కోరారు. తమ జిల్లా కేంద్రంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న వృద్ధాశ్రమానికి మంజూరు కు కృషి చేసిన తాజా మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత్ రెడ్డి, ఎం.డి.యాకూబ్,మెట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు ఒజ్జెల బుచ్చిరెడ్డి,కార్యదర్శి సౌడాల కమలాకర్, కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి రాజ్ మోహన్, స్వామి,మెట్ పల్లి,ఇబ్రహీంపట్నం,మల్లాపూర్ ,మండలాల,గ్రామాల సీనియర్ సిటీజేన్స్, పెన్షనర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కళాశాల విద్యార్థులచే రైతులకు అవగాహన



రుద్రంగి, పిబ్రవరి 20, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్ల రుద్రంగి మండలం మానాల గ్రామ రైతు వేదికభవనంలో మంగళవారం వ్యవసాయ విద్యార్థులు రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రొపెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయం వ్యవసాయ కళాశాల పొలాస విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణాత్మక తులనం, సామాజిక వనరులు, ప్రిఫరన్స్ ర్యాంకింగ్, సమస్యల చెట్టు, కాలనుగణ పటం, తదితర అంశాలపై ముగ్గులతో చిత్రాలు వేసి రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మానాల క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి విజయ్, ప్రదానోపద్యాయుడు రామకృష్ణ, రైతులు లచ్చిరెడ్డి, అంగరాకుల మహేష్, జక్కు గంగాదర్, వ్యవసాయ కళాశాల విద్యార్థులు వేముల అఖిల, మెరుగు సింధూజ, గాలి అమూల్య, చిక్కుల సుష్మప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

### పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ సెంటర్ కొరకు

## మంథని జేఎన్టియు పరిశీలన

### - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



రామగిరి,ఫిబ్రవరి 20:(ప్రజా కలం ప్రతినిధి)రాబోయే పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాలకు ప్రతిపాదనలు రూపొందించి రాష్ట్ర ఎన్నికల సంఘానికి నివేదిక సమర్పిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రామగిరిలో ఉన్న జే.ఎన్.టి.యు ను ఎన్నికల కౌంటింగ్ కేంద్రం నిమిత్తం అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ,శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి పరిశీలించారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు కోసం మంథని జెఎన్టియూ ను కలెక్టర్ పరిశీలించి,మంథని జేఎన్టీయూలో అందుబాటులో ఉన్న గదులు,హాళ్ళ వివరాలను కలెక్టర్ ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఉన్న పెద్దపల్లి,మంథని,రామగుండం,ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ల కౌంటింగ్ కేంద్రాలను మంథని జేఎన్టీయూలో ఏర్పాటు కోసం అవసరమైన మేర కౌంటింగ్ హాళు ,,స్ట్రాంగ్ రూమ్ ల ఏర్పాటుకు,పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు కోసం ప్రత్యేకంగా ఒక గది, కళాశాలలో అందుబాటులో ఉన్న గదుల వివరాలతో కూడిన నివేదికను ఎన్నికల సంఘం సీఈఓ కు నివేదిక సమర్పించడం జరుగుతుందని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి హనుమా నాయక్,ఎన్నికల డి.టి.ప్రవీణ్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ప్రశాంతత

### - డైరెక్టర్ సంజీవ్ కుమార్ - ప్రిన్సిపల్ కృష్ణప్రియ

### - ఆకట్టుకున్న ఫ్రీ పేస్ట్ గేమ్స్



సుల్తానాబాద్,ఫిబ్రవరి 20 (ప్రజాకలం ప్రతినిధి)క్రీడల ద్వారా మానసిక ఉల్లోసం, ప్రశాంతత లభి స్తుందని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల డైరెక్టర్ సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ అన్నారు.స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో రెండు రోజులుగా జరుగుతున్న ఫ్రీ పేస్ట్ కార్యక్రమంలో నర్సరీ,ఎల్ కేజీ,యూకేజీ విద్యార్థులకు, తల్లిదండ్రులకు రన్నింగ్,ఫ్రాగ్ జంప్,బుక్ బ్యాలెన్స్,మ్యూజికల్ చైర్ మొదలైన ఆటలను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలని విద్యార్థులకు సూచించారు.క్రీడల వలన కలిగే లాభాలను వివరించారు.క్రీడా పోటీలలో గెలుపొందిన తల్లిదండ్రులకు విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యలు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సేవ దృక్పతంతో సేవలందించాలి

### - ఎంపీపీ రేణుకాదేవి - జడ్పీటీసి ఘంటా రాములు

ఓదెల,ఫిబ్రవరి 20:(ప్రజా కలం ప్రతినిధి) విద్యార్థులు సేవ ధృక్పతంతో ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరం లో సేవలు అందించాలని ఎంపీపీ రేణుక దేవి,జడ్పీటిసి ఘంటా రాములు విద్యార్థులకు కోరారు.మండలంలోని కనగర్తి గ్రామంలో మంగళవారం శ్రీవాణి డిగ్రీ,పీజీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్.ఎస్.ఎస్,ప్రత్యేక శిబిరాన్ని గ్రామంలో గల కనగర్తి దాసరి పద్మ హన్మయ్య జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ ఆవరణలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిపి రేణుకా దేవి,జెడ్పిటిసి గంట రాములు హాజరై వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని కావున ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యం ఏర్పరుచుకుని దానికి అనుగుణంగా ప్రణాళిక చేసుకొని లక్ష్యం చేరుకోవాలన్నారు.ప్రతి పనిని కూడా కష్టంతో కాకుండా ఇష్టంతో చేయాలన్నరు.విద్యార్థులు సేవా దృక్పథంతో ఉండాలని తెలిపారు.సమాజంలో సేవాభావం కొరవడిందని మీరు చేసే జాతీయ సేవ వలన ప్రతి ఒక్కరిలో సేవాభావం పెంపొందాలన్నారు.అనంతరం కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ద్వారా నేటి నుంచి వారం రోజుల పాటు కనగర్తి గ్రామంలో




ఇంటింటి సర్వే తోపాటు కొన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని విద్యార్థులకు సూచించరు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కోడం స్వామి,స్కూల్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రమేష్,గ్రామ కార్యదర్శి సందీప్,కళాశాల ప్రిన్సిపాల్ బండారి కమలాకర్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రవణ్,అధ్యాపకులు అంబాల కుమార్,జంగ సంతోష్,సురేష్,భరత్,రజిత మేడం,ఇత్యాల. బాపురావు, తుడి రాజు,సాధిక్,దాసరి కుమార్,ఇత్యాల శ్రీనివాస్,విద్యార్ధి విద్యార్థినిలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


## ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు



కాల్వ శ్రీరాంపూర్,ఫిబ్రవరి 20:(ప్రజా కలం ప్రతినిధి) ఇటీవల కాల్వ శ్రీరాంపూర్ మండల పోలీస్ స్టేషన్ కు నూతనంగా వచ్చిన ఎస్సై ఓంకార్ యాదవ్ ను తాజా మాజీ సర్పంచ్ ఆకుల చిరంజీవి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎరాబాటి రవి తో పాటు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు అంబాల రాజేందర్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.వీరి వెంట ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ కొండ్ర వివేక్,నాయకుడు పాల శంకర్, చిలుముల రాజేష్ లు ఉన్నారు.


## నూతన ఎస్ఐ ను కల్సిన కాంగ్రెస్ నాయకులు

గొల్లపల్లి ఫిబ్రవరి 20 ప్రజ కలం ప్రతినిధి ఎస్ ఐ గా పెగడపల్లి నుండి బదిలీ పై వచ్చిన సతీష్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమం లో తాజా మాజి సర్పంచ్ లు చిర్ర గంగధర్ సరసాని తిరుపతి రెడ్డి పురంశెట్టి వెంకటేషము గొల్లపెల్లి టౌన్ అధ్యక్షులు నేరళ్ల మహేష్ ఉపసర్పంచ్ కొండ వెంకటేష్ గౌడ్ తడగొండ విజయ్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సంకటి శేఖర్ యాదవ్ ఓరుపుల రవి తదితరులు పాల్గొన్నారు



## కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ పార్టీ

### -ఎమ్మెల్యే విజయరమణ రావు



పెద్దపల్లి,ఫిబ్రవరి 20 :(ప్రజాకలం జిల్లాప్రతినిధి) కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు.సుల్తానాబాద్ మండలం,ఐతరాజ్ పల్లి గ్రామానికి చెందిన తొంటి బీరయ్య గత కొన్ని రోజుల క్రితం మృతి చెందగా,ఎలిగేడు మండలం,సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన జాతరగొండ రజిత–ఓదెలు గత కొన్ని రోజుల క్రితం విద్యుత్ షాక్ కు గురై ప్రమాదంలో మృతి చెందారు.ఇరువురు కాంగ్రెస్ పార్టీ సభ్యులు కావడంతో మృతుల ఒక్కోక్క కుంటుంబాని రెండు లక్షల రూపాయల బీమా మంజూరయ్యింది.దీనికి సంబంధించిన చెక్కును ఎమ్మెల్యే విజయరమణ రావు మంగళవారం మృతుల కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మృతుల కుటుంబంలో చదువుకుంటున్న పిల్లలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.పార్టీకి కార్యకర్తలే పట్టు కొమ్మలని,కార్యకర్తలను పార్టీ ప్రాణంగా చూసుకుంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతటి అన్నయ్య గౌడ్,మినిపల ప్రకాష్ రావు,దన్యక్ దామోదర్ రావు,సాయిరి మహేందర్,హర్షనపల్లి వెంకటేశ్వర్ రావు,గుజ్జెటి వెంకన్న,సమా రాజేశ్వర్ రెడ్డి,చిలుక సతీష్,ఎర్రం రాజిరెడ్డి, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## బీటుకు మూడు రోజులు సెలవు

మెట్ పల్లి, ఫిబ్రవరి 20 (ప్రజాకలం ప్రతినిధి) :వ్యాపారస్తులు, కమిషన్ ఏజంట్, హమాలి, దడవాయి, ఆడకూలీల విజ్ఞప్తి మేరకు మేడారం సమ్మక్క సారాలమ్మ జాతర సందర్భముగా గురువారం, శుక్రవారం, శనివారం మూడు రోజులు మార్కెట్ యార్డు పసుపు కొనుగోళ్లు జరుపబడవని మెట్పల్లి బీటు కార్యదర్శి తెలిపారు రైతు సోదరులు గమనించి మార్కెట్ కమిటీకి గమనించి సహకరించగలరని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రజాకలం
బుధవారం, ఫిబ్రవరి 21, 2024

## నేడు అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం

మనిషి జీవితంలో మొదట నేర్చుకునే భాష మాతృభాష. తల్లి ఒడే బిడ్డకు తొలి బడి. తన తల్లిని ఎవరూ చెప్పకుండానే అమ్మా అని బిడ్డ ఎలా పిలుస్తాడో.. మాతృభాష కూడా అంతే. మాతృభాష సహజంగా అబ్బుతుంది. అప్రయత్నంగా వస్తుంది. అమ్మ మాటే మాతృభాష. అందుకే ప్రతి బిడ్డ అమ్మను కాపాడుకున్నట్టే మాతృభాషను కూడా కాపాడుకోవాలి. మనుగడ కోసం ఇతర భాషలను నేర్చుకోవడంలో తప్పులేదు. అయితే వాటి ప్రభావం మాతృభాషపై పడకుండా చూసుకోవాలి. అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21 న ప్రపంచవ్యాప్తంగా నిర్వహించాలని 1999 నవంబరు 17న యునెస్కో ప్రకటించింది. 2000 సంవత్సరం నుంచి ప్రతి ఏటా మాతృభాషా పరిరక్షణ కార్యక్రమాన్ని యునెస్కో డైరెక్టర్ జనరల్ ప్రకటిస్తూ వస్తున్నారు. ప్రపంచంలో చిన్న, పెద్ద భాషలన్నిటినీ రక్షించుకోవాలని, భాషా సాంస్కృతిక వైవిధ్యాన్ని కాపాడుకోవడం ద్వారానే మనం జీవ వైవిధ్యాన్ని కాపాడుకోగలమని యునెస్కో చెబుతోంది. యునెస్కో 1999 ఫిబ్రవరి 21 న అంతర్జాతీయ మాతృభాష దినంగా ప్రకటించింది. 2000 ఫిబ్రవరి 21 నుండి ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నారు. బంగ్లాదేశీయులు (అప్పటి తూర్పు పాకిస్తానీయులు ) చేసిన భాషా ఉద్యమానికి నివాళిగా ప్రతి ఏట ఈ అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము. 1947 లో భారత దేశం, పాకిస్తాన్ విభజన జరిగినప్పుడు పాకిస్తాన్ రెండు భౌగోళికంగా వేర్వేరు భాగాలు ఏర్పడింది. ఒకటి తూర్పు పాకిస్తాన్ (ప్రస్తుతం బంగ్లాదేశ్ అని పిలుస్తారు) రెండవది పశ్చిమ పాకిస్తాన్ (ప్రస్తుతం పాకిస్తాన్ అని పిలుస్తారు). సంస్కృతి, భాష మొదలైన వాటిలో రెండు ఒకదానికొకటి చాలా భిన్నంగా ఉండేవి. ఈ రెండు భాగాలను భారతదేశం వేరు చేసింది.తూర్పు పాకిస్తాన్ (ఇప్పుడు బంగ్లాదేశ్), పశ్చిమ పాకిస్తాన్ (ఇప్పుడు పాకిస్తాన్ ) కలిపి మెజారిటీ ప్రజలు బెంగాలీ లేదా బంగ్లా భాష ఎక్కువగా మాట్లాడేవారు.1948 లో అప్పటి పాకిస్తాన్ ప్రభుత్వం ఉర్దూను పాకిస్తాన్ జాతీయ భాషగా ప్రకటించింది. దీనికి తూర్పు పాకిస్తాన్ ప్రజలు అభ్యంతరం తెలిపారు.తూర్పు పాకిస్తాన్ జనాభాలో ఎక్కువ భాగం బెంగాలీ మాట్లాడతారు. ఉర్దూతో పాటు బెంగాలీ కూడా జాతీయ భాషలలో ఒకటిగా ఉండాలని వారు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌ను తూర్పు పాకిస్థాన్‌కు చెందిన ధీరేంద్రనాథ్ దత్తా 1948 ఫిబ్రవరి 23 న పాకిస్తాన్ రాజ్యాంగ సభలో లేవనెత్తారు. తూర్పు పాకిస్తాన్ ప్రజలు (ప్రస్తుతం బంగ్లాదేశ్) నిరసనలు చేపట్టారు. భాష సమాన హోదా కోసం ఉద్యమం చేపట్టారు. ఈ ఉద్యమాన్ని అణచివేయడానికి పాకిస్థాన్ ప్రభుత్వం 144 సెక్షన్, ర్యాలీలు, మొదలైనవి ఢాకా నగరంలో నిషేధించింది. ఢాకా విశ్వవిద్యాలయం విద్యార్థులు, సాధారణ ప్రజల సహకారంతో భారీ ర్యాలీలు, సమావేశాలు ఏర్పాటు చేశారు. 1952 ఫిబ్రవరి 21 న ర్యాలీలో పాల్గొన్న వారిపై పోలీసులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో సలాం, బర్కాట్, రఫీక్, జబ్బర్, షఫియూర్ మరణించారు. వందలాది మంది గాయపడ్డారు. చరిత్రలో ఇది చాలా అరుదైన సంఘటన, ప్రజలు తమ మాతృభాష కోసం ప్రాణాలను అర్పించారు. పోలీసుల దాడికి నిరసనగా ముస్లిం లీగ్ అదే రోజు పార్లమెంటరీ పార్టీకి రాజీనామా చేశారు. ఉద్యమం పెరుగుతున్న నేపథ్యంలో, పాకిస్తాన్ కేంద్ర ప్రభుత్వం చివరకు దిగి వచ్చింది. 1954 మే 8 న పాకిస్తాన్ రాజ్యాంగ సభలో బెంగాలీని రాష్ట్ర భాషలలో ఒకటిగా స్వీకరించారు. 1956 లో పాకిస్తాన్ మొదటి రాజ్యాంగం అమల్లోకి వచ్చినప్పుడు, ఆర్టికల్ 214 లో బెంగాలీ ఉర్దూలను పాకిస్తాన్ రాష్ట్ర భాషలుగా పేర్కొంది. 1971 లో బంగ్లాదేశ్ స్వతంత్రమైనప్పుడు, బెంగాలీ ఏకైక రాష్ట్ర భాషగా ప్రవేశపెట్టబడింది. యునెస్కో బంగ్లా భాషా ఉద్యమం, మానవ భాష సాంస్కృతిక హక్కులను పురస్కరించుకుని 1999 ఫిబ్రవరి 21, న అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం ప్రకటించింది.



### దేశంలో నైపుణ్యంతో కూడిన గోల్ఫ్‌ను ప్రోత్సహించడానికి పిజిటిఐ చేపట్టిన ప్రయత్నానికి

Dream Valley... Group

# మద్దతుగా డ్రీమ్ వ్యాలీ గ్రూప్

-పిజిటిఐ సిఇఓ ఉత్తమ్ సింగ్ ముండే

-వూటీ మాస్టర్స్ 2024ను డ్రీమ్ వ్యాలీ గ్రూప్ సమర్పిస్తున్నట్టు ప్రకటించిన డ్రీమ్ వ్యాలీ గ్రూప్ మరియు పిజిటిఐ

-టోర్నమెంట్ ఫిబ్రవరి 21-24 మధ్య జరుగుతుంది

-అందించే బహుమతి మొత్తం రూ. 1 కోటి

-పాల్గొనే పూర్వ ఛాంపియన్ మను గండాస్, అమన్ రాజ్, కరణ్ ప్రతాప్ సింగ్, రాహిల్



**హైదరాబాద్, ఫిబ్రవరి 20 (ప్రజాకలం ప్రతినిధి):** ప్రొఫెషనల్ గోల్ఫ్ టూర్ ఆఫ్ ఇండియా (పిజిటిఐ)తో భాగస్వామ్యంతో వూటీ మాస్టర్స్ 2024 వివరాలను డ్రీమ్ వ్యాలూ గ్రూప్ ప్రకటించింది, ఈ కార్యక్రమం వికారాబాద్‌లోని వూటీ గోల్ఫ్ కౌంటీలో ఫిబ్రవరి 21-24 మధ్య జరుగుతుంది. ఈ టోర్నమెంట్‌లో 1 కోటి రూపాయలను బహుమతి మొత్తంగా అందజేస్తారు. ప్రో-ఎఎం కార్యక్రమం ఫిబ్రవరి 25న జరుగుతుంది.

ఈ రంగంలోని భారతీయ అగ్రశ్రేణి నిపుణులైన డిఫెండింగ్ ఛాంపియన్ మను గందాస్, అమన్ రాజ్, కరణ్ ప్రతాప్ సింగ్, రాహల్ గంగ్జీ, ఉదయన్ మనే, సచిన్ బైసోయా, ఖలిన్ జోషి తదితరులు పాల్గొంటారు. పోటీలో పాల్గొనే ప్రసిద్ధ విదేశీయుల్లో శ్రీలంకకు చెందిన ఎన్.తంగరాజ, కె.ప్రభాకరన్, బంగ్లాదేశ్‌కు చెందిన జమాల్ హెుస్సైన్, బాదల్ హెుస్సైన్, అండొర్రాకు చెందిన కెవిన్ ఎస్టీవ్ రిగైల్, నేపాల్‌కు చెందిన శుక్రా బహద్దూర్ రాయ్, అదే విధంగా చిలికి చెందిన, పిటిజిఐ క్వాలిఫయింగ్ స్కూల్ విజేత అయిన మాటియాస్ డొమింగ్యూజ్, నేపాల్‌కు చెందిన సుభాష్ తమంగ్, ఇటలీకి చెందిన మిచెల్ ఓర్టోలానీ, చెకియాకు చెందిన స్టెఫాన్ డానెక్, అమెరికాకు చెందిన డొమినిక్ పిక్సిరిల్లో, జర్మనీకి చెందిన వెన్జెల్ క్రజెన్క్ తదితర ఔత్సాహిక క్రీడాకారులు కూడా ఉన్నారు.

రంగంలో ఉన్న స్థానిక ఆటగాళ్ళలో వూటీ గోల్ఫ్ కౌంటీకి చెందిన మహమ్మద్ అజార్, రాహుల్ మాలిక్, ఔత్సాహికులైన వోలిక్ గద్వాల్, సమీపంలోని హైదరాబాద్‌కు చెందిన సూరజ్ జోషీ కూడా తదితరులున్నారు. వూటీ గోల్ఫ్ కౌంటీ 8-హెూల్ ఛాంపియన్‌షిప్ గోల్ఫ్ కోర్స్, ఖరీదైన రెసిడెన్షియల్ యూనిట్లు మరియు విలాసవంతమైన రిసార్టులతో కూడిన సహజమైన హరిత వనం. వూటీ గోల్ఫ్ కౌంటీ హైదరాబాద్ నగరం మరియు చుట్టుపక్కల ఉన్న గోల్ఫ్ క్రీడాకారులకు గోల్ఫ్ ఆటను సులభంగా అందుబాటులో ఉండేలా నిర్మితమైంది. వికారాబాద్ ప్రాంతం నుండి శుద్ధి చేసిన మురుగునీటిని గోల్ఫ్ కోర్స్ నిర్వహణకు ఉపయోగిస్తున్నందున ఇది పర్యావరణ అనుకూలమైన గోల్ఫ్ కౌంటీ కూడా.

డ్రీమ్ వ్యాలీ గ్రూప్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సంతోష్ రెడ్డి కంచర్ల హర్షం వ్యక్తం చేస్తూ, "భారత ల్ఫ్ రంగంలో విశిష్టమైన ప్రఖ్యాతి చెందిన పిజిటిఐతో మరోసారి భాగస్వాములు కావడం మాకు చాలా ఆనందంగా ఉంది. మా భాగస్వామ్యం టోర్నమెంట్‌లకు ఆశాజనకమైన భవిష్యత్తును అందిస్తుంది. వూటీ మాస్టర్స్ 2024 కోసం సిద్ధమవుతూ, పాల్గొనబోతున్న ప్రతిభావంతులందరికీ శుభాకాంక్షలు" అని తెలిపారు. ఈ అభిప్రాయాన్ని డ్రీమ్ వ్యాలీ గ్రూప్ సిఇఓ శ్రీ పృధ్వీరెడ్డి కంచర్ల బలపరుస్తూ, రాబోయే సవాల్‌ను ప్రధానంగా ప్రస్తావిస్తూ "ఈ ఎడిషన్ ఆటగాళ్ళకూ, సవాల్ విసిరే రేస్‌కోర్సుకూ మధ్య ఉల్లాసకరమైన పోరు సాగబోతోందని హామీ ఇస్తోంది. గౌరవప్రదమైన నిపుణులు మరియు ప్రఖ్యాత గోల్ఫ్ క్రీడాకారులు పోటీకి సిద్ధంగా ఉన్నందున, మనం ఒక అసాధారణమైన ఈవెంట్‌ను చూడబోతున్నాం పిజిటిఐతో మా గత భాగస్వామ్యాలు తిఫలదాయకంగా ఉన్నాయి, భవిష్యత్ టోర్నమెంట్లలో నిరంతర భాగస్వామ్యాన్ని మేము ఆసక్తిగా ఎదురు చూస్తున్నాం" అని తెలిపారు. టోర్నమెంట్ గురించి పిజిటిఐ సిఇఓ ఉత్తమ్ సింగ్ ముండే మాట్లాడుతూ "భారతదేశంలో వృత్తినైపుణ్యంతో కూడిన గోల్ఫ్ ను ప్రోత్సహించడానికి మేము చేపట్టిన ప్రయత్నానికి మద్దతుగా నిలిచిన డ్రీమ్ వ్యాలీ గ్రూప్‌కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. 2022లో మొదటి ఎడిషన్ విజయవంతమైన తరువాత, డ్రీమ్ వ్యాలీ గ్రూప్ భాగస్వామ్యంతో వూటీ మాస్టర్స్ ను ప్రధానమైన ఈవెంట్స్ లో ఒకటిగా తీర్చిదిద్దడానికి మేము ఎదురుచూస్తున్నాం. ఈ ఈవెంట్‌ను నిర్వహించడం ద్వారా అద్భుతమైన వూటీ గోల్ఫ్ కౌంటీని దేశంలోనే ప్రముఖ గోల్ఫ్ గమ్యస్థానంగా చాటి చెప్పాలని మేము కోరుకుంటున్నాం" అని తెలిపారు.

# గోవా సీఎం డా. ప్రమోద్ సావంత్ తో కలిసి విజయసంకల్ప యాత్ర

## -భువనగిరి సభలో పాల్గొన్న ఈటల రాజేందర్.



**భువనగిరి ఫిబ్రవరి 20 (ప్రజాకలం ప్రతినిధి):** ఈటల రాజేందర్ మాట్లాడుతూ: ఈశఖం మోదీ శఖం. భువనగిరి ఖిల్లా సాక్షిగా తెలంగాణ కోసం కొట్లాడినం. సాదించుకున్నాం. ఈ సభ పేరే విజయసంకల్ప యాత్ర. 140 కోట్ల భారత ప్రజల ముద్దుబిడ్డ మోదీ మరోసారి ప్రధాని కావాలని ప్రజలందరూ సంకల్పించారు. ఈసారి యువత, మహిళలు అంతా మోడీ కే ఓటు వేయాలని నిచ్చయించుకున్నారు. అయోధ్య రామమందరం తిరిగి నిర్మించి 500 ఏళ్ల క్రితం కూలిన భారతజాతి విశ్వాసాన్ని నిలబెట్టారు కాబట్టే దేశప్రజలందరూ జై శ్రీరాం, జై మోదీ అంటున్నారు. దేశమంతా భిన్న సంస్కృతులు, భిన్న ప్రజలు ఉన్నా అందరూ మా మోదీ అని గర్వంగా చెప్పుకుంటున్నారు. మోదీ వచ్చాక ప్రపంచంలో ఎక్కడ ఉన్నా నేను భారతీయుని అంటే గౌరవం పెరిగింది అని గొప్పగా చెప్పుకుంటున్నారు. అబ్దుల్ కలాం రాష్ట్రపతి హెూదాలో అమెరికా పోతే బూట్లు విప్పి చెక్ చేసి అవమానించారు. కానీ ఇప్పుడు అమెరికా ప్రెసిడెంట్ భుజంమీద చేయివేసి మాట్లాడే సత్తా మన మోడీ సంపాదించుకున్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో సెల్ఫ్ రెస్పెక్ట్ సంపాదించుకున్నాం. పదవివచ్చాక గతం మర్చిపోతారు కాని చాయ్ అమ్ముకున్న స్థాయి నుండి వచ్చాను అని గర్వంగా చెప్పుకొనే బిడ్డ మోదీ. కష్టాలు తెలిసిన బిడ్డ కాబట్టే 12 కోట్ల టాయిలెట్ నిర్మించి ఆడబిడ్డల ఆత్మగౌరవం కాపాడిన బిడ్డ మోదీ. కరోనా వస్తే మోదీ కన్నీళ్లు పెట్టలేదు. ధైర్యం ఇచ్చి కాపాడారు. ప్రపంచానికి వాక్సిన్ అందించారు. మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ 5 వ ఆర్థిక శక్తిగా ఎదిగింది. మూడవ స్థానం తీసుకురావాలి అనేది మోదీ సంకల్పం. యువశక్తి గలిగినది మన భారత దేశం. మన ఎలక్ట్రానిక్ వస్తువులు మనదేశంలోనే ఉత్పత్తి చేసుకునే స్థాయికి ఎదిగినం. ఇప్పుడు అంతా మేడ్ ఇన్ ఇండియా. కుటుంబాన్ని ముందు పెట్టడం వల్లనే జాతిపిత అవుదామనుకున్న కేసీఆర్ 10 ఏళ్లకే ఖతం అయ్యిండు. నాకు కుటుంబం లేదు 140 కోట్ల మంది నా కుటుంబం అని చెప్పుకునే వ్యక్తి నరేంద్ర మోదీ. ఈశఖం మోదీ శఖం. బీజేపీ వస్తే కమ్యూనల్ దేశం అవుతుంది అన్నారు. కాలేదు సరికదా.. ట్రిపుల్ తలాక్ రద్దుతో ముస్లిం మహిళల హృదయాల్లో స్థానం సంపాదించుకున్న వ్యక్తి మోదీ. కాంగ్రెస్ హామీలపై ఇప్పుడే విమర్శించను.. కానీ మీ హామీలు అమలు చేయకపోతే వదిలిపెట్టేది లేదు. ఈ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ కి ఓట్లు వేస్తే వృధా. సురక్షితంగా.. సుభిక్షంగా.. ఆత్మగౌరవంతో గల్లా ఎగురవేసుకొని బ్రతకాలి అంటే నరేంద్ర మోదీకి ఓటు వేసి గెలిపించాలి అని విజ్ఞప్తి చేస్తున్నా. తెలంగాణలో 17 సీట్లకోసం బీజేపీ కొట్లాడుతోంది.

# పకడ్బందీగా పబ్లిక్ పరీక్షలను నిర్వహించాలి

## - అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్

- ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు ఇంటర్,మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు 10వ తరగతి పరీక్షల నిర్వహణ
- ఇంటర్ పరీక్షల కోసం 24,10వ తరగతి పరీక్షలకు 45 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలి
- పరీక్షా సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలి
- ఇంటర్,పదవ తరగతి పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్



పెద్దపల్లి,ఫిబ్రవరి 20:(ప్రజా కలం ప్రతినిధి)జిల్లాలో ఇంటర్,10వ తరగతి పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో ఇంటర్,పదవ తరగతి పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారు లతో సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ,ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు ఇంటర్ పరీక్షలు, మార్చి18 నుంచి ఏప్రిల్ 2 వరకు పదవ తరగతి పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఇంటర్ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు,10వ తరగతి పరీక్షలు ఉదయం 9-30 గంటల నుంచి 12-30వరకు నిర్వహించడం జరుగుతుందని,మార్చి 26,28 తేదీలలో నిర్వహించు సైన్స్ పరీక్ష ఫిజిక్స్,బయాలజీ పరీక్షలు 2 రోజులు ఉదయం 9-30 నుంచి 11 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.జిల్లాలో పరీక్షల నిర్వహణ కోసం అవసరమైన మేర పరీక్షా కేంద్రాలను సిద్ధం చేసినట్లు,ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం 24,10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం 45 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని అధికారులు తెలిపారు.పబ్లిక్ పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని,పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని,అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలని,ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని తెలిపారు.పరీక్ష కేంద్రంలో సిసి టీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని,పరీక్షా ప్రశ్న పత్రాల లీకేజీ ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకుండా చీఫ్ సూపరిండెంట్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల సమక్షంలో ప్రశ్నపత్రాల కవర్ సీళ్లు ఓపెన్ చేయాలని,ఆ సమయంలో అధికారులు సెల్ ఫోన్ తీసుకు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు,కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు.పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో రామగుండం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన,జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి,ఏసిపిలు ఎం.రమేష్, జి.క్రిష్ణ, సి.ఐ.క్రిష్ణ, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, ఆర్టిసి,విద్యుత్,పంచాయతీ, మునిసిపల్, పోస్టల్,ట్రెజరీ,సంబంధిత ఇతర శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్యూరిఫైడ్ ఓటర్ జాబితాను తయారు చేయాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత



జగిత్యాల ఫిబ్రవరి20( ప్రజా కలం జిల్లా ప్రతినిధి): ప్యూరీఫైడ్ ఓటరు జాబితాను తయారు చేయాలని అదనపు కలెక్టర్ బి.ఎస్.లత అన్నారు. మంగళవారం రోజున IDOC సమావేశ మందిరంలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా స్టేక్ హెూల్డర్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పారదర్శకమైన ఖశ్చిత మయిన, శుద్ధమైన ఓటరు జాబితా తయారుచేయాలని అన్నారు. ఇకముందు జరిగే ఎన్నికలకు ఓటరు జాబితా కీలకమని అన్నారు. ప్రముఖులు, ముఖ్యుల పేర్లు తప్పిపోకుండ చూడాలని, అర్హత కలిగిన వారిని ఓటరుగా నమోదు చేయాలని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో మునిసిపల్ రిసోర్స్ పర్సన్ లు ఇంటింటికీ వెళ్లి పరిశీలించాలని, మరణించిన వారి పేర్లను తొలగించాలని, 18 ఏళ్లు నిండిన వారిని ఓటరుగా నమోదు చేయాలని, శాశ్వతంగా వెళ్లిపోయిన వారి పేర్లను నిబంధన ప్రకారం తొలగించాలని సూచించారు. అంతకు ముందు స్వీప్ నోడల్ అధికారి లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ, అన్ని శాఖల సహకారంతో ఓటరు జాబితాలో ప్యూరిఫైడ్ గా నిర్వహించామని అన్నారు. కళాశాలలో, వివిధ విద్యాలయాల్లో అర్హత కలిగిన వారి పేర్లను ఓటరుగా నమోదు చేయాలని అన్నారు. బూత్ స్థాయి అవగాహన కల్పించాలని సూచించారు. కాలేజ్ అంబాజీడర్లు పేర్లను ప్రతిపాదించాలని, అట్టి జాబితాలను రెండు రోజుల్లో పంపించాలని తెలిపారు. ఈ సమావేశంలో కోరుట్ల ఆర్డీఓ రాజేశ్వర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బడ్జెట్ మీటింగ్ వాయిదా వేయాలి

## - వార్డు కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ - రఘు




జగిత్యాల ఫిబ్రవరి20(ప్రజాకలం జిల్లా ప్రతినిధి): జగిత్యాల మున్సిపాలిటీకి సంబందించిన బడ్జెట్ సమావేశం 23 న ఏర్పాటు చేశారని, జగిత్యాల మున్సిపాలిటీలో ఖాళీగా ఉన్న చైర్పర్సన్ పదవి ఎన్నిక కోసం ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో అటు తర్వాతే సమావేశం ఏర్పాటు చేసి బడ్జెట్ సమావేశాలు నిర్వహించాలని 35 వ వార్డ్ కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ మంగళవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ కు ఒక వినతిపత్రం అందజేశారు.మున్సిపల్ లో ఖాళీగా ఉన్న చైర్మన్ పదవి ఎన్నిక కొరకు 24 లోపల సభ్యులకు అందచేసి, 28 న ఎలక్షన్ అదికారి సమక్షంలో ఎన్నిక జరపాలని ఎలక్షన్ కమీషన్ ఇచ్చినందున ఈ బడ్జెట్ సమావేశాన్ని వాయిదా వేసి చైర్మన్ ఎన్నిక జరిపి, కొత్త ఛైర్మన్ ఆధ్వర్యంలో బడ్జెట్ సమావేశం నిర్వహించాలని ఆమె కోరారు. సభ్యులందరు హాజరు కావాల్సిన అవసరంతో పాటు బడ్జెట్ పై పూర్తి స్థాయి చర్చ జరగాలన్నారు. సమ్మక్క సారక్క జాతర కూడ జరుగుతున్న దృష్ట్యా కొంత మంది జాతరకు వెళ్లే అవకాశం ఉన్న దృష్ట్యా కొత్త చైర్మన్ ఎన్నిక అయిన తరువాతనే బడ్జెట్ సమావేశం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని హనుమండ్ల జయశ్రీ - రఘు జిల్లా కలెక్టర్ కు ఇచ్చిన లేఖలో విజ్ఞప్తి చేశారు

# మాదిగల జోడో యాత్రకు తరలి రండి

- పెద్దపల్లి లో ఈ నెల 23న మాదిగల జోడో యాత్ర
- మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు అక్కపాక సంపత్

పెద్దపల్లి,ఫిబ్రవరి 20:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఈనెల 23న నిర్వహించనున్న మాదిగల జోడో యాత్రను విజయవంతం చేయాలని



మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు అక్కపాక సంపత్ పిలుపునిచ్చారు. పెద్దపల్లి జూనియర్ కళాశాల మైదానంలో మంగళవారం ఏర్పాటు చేసిన మాదిగ జేఏసీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న సంపత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జనాభా దామాషా ప్రకారం మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని,ప్రతి జిల్లాలో మాదిగలను ఐక్యం చేయడానికి మాదిగల జోడో యాత్రను తెలంగాణ రాష్ట్ర తొలిఎస్సీ కార్పోరేషన్ ఛైర్మన్ డా.పిడమర్తి రవి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ నెల 21 న హైదరాబాద్ లో యాత్ర ప్రారంభమై పెద్దపల్లికి 23 న చేరుకుంటుందని జిల్లాలోని మాదిగలు,మాదిగ అనుబంధ సంఘాలు,మాదిగ ఉపకులాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కోరే సదానందం,కమల్,శ్రీనివాస్, సాయి,వంశీ, గట్టయ్య,సురేందర్ పాల్గొన్నారు.

# విద్యార్థులు ఇష్టపడి చదివాలి



మెట్ పల్లి, ఫిబ్రవరి 20 (ప్రజాకలం ప్రతినిధి) :విద్యార్థులు ఇష్టపడి చదివితే, కష్టమనేది తెలియదని - పలువురు పూర్వ విద్యార్థులు అన్నారు. పెద్దాపూర్ క్యాంపు తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర విద్యాలయం, జూనియర్ కళాశాలలో పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రిన్సిపాల్ కే విద్యాసాగర్ మాట్లాడుతూ పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులు వ్యక్తిత్వ వికాసం వృద్ధి చేసుకోవాలని అన్నారు. గురుకుల సొసైటీ విద్యావిధానాలకు తగ్గట్లుగా విద్యను బోధించుచున్నామని అన్నారు.ప్రత్యేక చదువు, పరీక్షలను నిరంతరంగా నిర్వహించుచున్నామని అన్నారు.ఆరోగ్యకరమైన ఆహారమును అందించుచున్నామని అన్నారు.పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు వెంకటరమణ, ఉపాధ్యక్షులు డీఈ తిరుపతి లు మాట్లాడుతూ పదవతగతి, ఇంటర్ విద్యార్థులు బాగా చదవాలని అన్నారు. త్వరలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేయనున్నామని అన్నారు. విద్యార్థులు శ్రద్ధతో, గట్టి సంకల్పంతో ఆత్మవిశ్వాసంతో ఇష్టపడి చదవాలన్నారు. గత ఏడాది పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన పదవ, ఇంటర్ విద్యార్థులకు పదివేల నగదు రూపాయలను ఈ విద్యా సంవత్సరము 5 నుండి 10 వ తరగతివరకు యస్ ఏ పరీక్షల్లో మొదటి ర్యాంకులను పొందిన విద్యార్థులకు, ప్రస్తుత 10 వ తరగతి విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ లు, పెన్నులు, పరీక్షా ప్యాడ్ లను బహుమతులుగా ఉచితంగా అందజేశారు. పూర్వ విద్యార్థులు- కట్కం మహేశ్, శ్రీనివాసరెడ్డి, దేవేందర్, అల్లూరి మహేందర్ రెడ్డి, ఉపేందర్,చంద్రయ్య, కళాశాల, విద్యాలయము అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గంగాపుత్రా యువజన సంఘం ఆధ్వర్యంలో భీష్మ ఏకాదశి వేడుకలు

రాయికల్,ఫిబ్రవరి 20(ప్రజాకలం ప్రతినిధి) భీష్మ ఏకాదశి సందర్భంగా గంగాపుత్రా యువజన సంఘం ఆధ్వర్యంలో ఇటిక్యాల రోడ్ 8వ వార్డ్ లో గంగపుత్రుల పితామహులు భీష్మని పథకాన్ని ఎగురవేసి ఘనంగా భీష్మ ఏకాదశి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు తోపరాపు రవీందర్ మాట్లాడుతూ మన పూర్వీకులచరిత్రని మరువద్దు అని గంగాదేవి పుత్రులుగా భీష్మ వంశ వారసులుగా గంగపుత్రులు మన కులానికి అదృష్టంగా భావించాలి అని సభ్యులను ఉదేసించి చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కల్లేడ సునీత మండల గంగపుత్ర యువజన అధ్యక్షుడు కల్లేడ ధర్మపురి.ఫిషర్ మెన్ యూనియన్ అధ్యక్షులు సురేష్ సభ్యులు మహేష్ రంజిత్ కిరణ్ గంగాధర్ అశన్న రమేష్ రాజు గంగపుత్ర సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# మాదిగశక్తి మండల కన్వీనర్ గా రమేష్ బాబు



పెద్దపల్లి,ఫిబ్రవరి 20:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) మాదిగశక్తి కాల్వ శ్రీరాంపూర్ మండల కన్వీనర్ గా అంకంపల్లి గ్రామానికి చెంది బోటుకు రమేష్ బాబును సురేందర్ సన్నీ ఆదేశాల మేరకు నియమించినట్లు పెద్దపల్లి జిల్లా కన్వీనర్ కల్లెపెల్లి రవి తెలిపారు. ఈ మేరకు నియామక పత్రాన్ని మంగళవారం రమేష్ బాబుకు అందించారు. దళిత,బహుజన భావజాలంతో ముందుకు నడుస్తూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్,జ్యోతిరావ్ పూలె,కాన్షీరామ్ ఆశయాలకు అనుగుణంగా పని చేస్తున్న రమేష్ బాబు పదవీ బాధ్యతలు అప్పాజెప్పినట్లు రవి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వినర్ ఈదునూరి ప్రేమ్ పాల్గొన్నారు.


# గాయత్రి విద్యార్థులకు ఎస్ఏటీ ఒలంపియాడ్‌లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్




పెద్దపల్లి,ఫిబ్రవరి 20:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) ఇటీవల ట్రస్మా,తెలంగాణ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సైంటిఫిక్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇంటర్ స్టేట్ ఒలంపియాడ్ -2024 లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో 8వ తరగతి చదువుతున్న భూసారపు విక్షిత్ స్టేట్ ఫస్ట్ ర్యాంక్, 9వ తరగతి చదువుతున్న శిఫానా అంజుమ్,6వ తరగతి చదువుతున్న కొమురవెల్లి కార్తీక్ లకు స్టేట్ సెకండ్ ర్యాంక్ తోపాటు ఇతర 12 మంది విద్యార్థులు స్టేట్ ర్యాంక్ లు సాధించారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ అభినందించారు.ఈ సందర్భంగా గాయత్రి విద్యానికేతన్ కరస్పాండెంట్ రజనీ దేవి మాట్లాడుతూ పిల్లలలో పోటీతత్వం, పరీక్షల పట్ల అవగాహన,విషయ పరిజ్ఞానం పెంపొందించాలనే ఆలోచనతో విద్యార్థులు ఒలంపియాడ్ పరీక్షలు రాసేలా ప్రోత్సహిస్తున్నామని అన్నారు.ఈ పరీక్షల ద్వారా పిల్లలకు ఓఎంఆర్ షీట్ అంటే ఏమిటి,వివరాలను అందులో ఎలా రాయాలి, అలాగే పోటీ పరీక్షల్లో ఎలాంటి ప్రశ్నలు వస్తాయి,జనరల్ నాలెడ్జ్, రీజనింగ్,మెంటల్ ఎబిలిటీ విషయాల మీద పిల్లలకు ఒక అవగాహన వచ్చి, భవిష్యత్ లో ఉండే పోటీని తట్టుకోవాలంటే మనం ఇంకా ఎంత కృషి చేయాలి మరియు వివిధ విషయాల పట్ల మనకున్న జ్ఞానం స్థాయిని తెలుసుకొని ఒక అంచనాకు వచ్చే అవకాశం ఉందన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో స్టేట్ ర్యాంక్ సాధించిన విద్యార్థినీ విద్యార్థులకి ధృవ పత్రాలను అందజేసి విద్యార్థులను,ప్రోత్సహించిన అధ్యాపకులు రజియుద్దీన్,నాసియాలను అభినందించారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్ పాల్గొన్నారు.

# జాతర ఏర్పాటులపై పోలీస్ అధికారుల పర్యవేక్షణ

ఓదెల,ఫిబ్రవరి20:(ప్రజా కలం ప్రతినిధి) మండలంలో కొలనూర్ గ్రామ శివారులో ఈనెల 21 నుండి జరిగే సమ్మక్క -సారలమ్మ జాతర ఏర్పాట్లను పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ,సుల్తానాబాద్ సీఐ జగదీష్, పొత్కపల్లి ఎస్ఐ జి.అశోక్ రెడ్డి,లతో కలిసి



పరిశీలించారు.కొలనూరు జాతర కు వచ్చే ప్రజలు పోలీసుల సలహాలు సూచనలు పాటించి ప్రశాంతమైన వాతావరణంలో సమ్మక్క-సారక్క లను దర్శించుకుని వెళ్లాలని సూచించారు. పోలీసులు చూపించిన ప్రదేశంలో వాహనాలు పార్కింగ్ చేసుకోవాలని రోడ్డుకు అడ్డదిడ్డంగా వాహనాలు పార్కు చేయవద్దని ప్రజలకు ఇతర భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఏసిపి జాతర నిర్వహకులకు సూచించారు.జాతర జరుగు ప్రదేశాలలో బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జాతర నిర్వహించే నిర్వాహకులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై అవగాహన

## - మ్యూజియంను సందర్శించిన నోబెల్ విద్యార్థులు

పెద్దపల్లి,ఫిబ్రవరి20(ప్రజాకలం జిల్లాప్రతినిధి) జిల్లా కలెక్టరేటులో పెద్దపల్లి జిల్లా సాంస్కృతిక చరిత్రను ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన మ్యూజియంను నోబెల్ హైస్కూల్ విద్యార్థులు మంగళవారం ఫీల్డ్ విజిట్లో భాగంగా సందర్శించారు.ఈ సందర్భంగా మ్యూజియంలో ప్రదర్శనలో ఉంచిన జిల్లా సాంస్కృతిక చరిత్రను విద్యార్థులకు కలెక్టరేటు అధికారులు వివరించారు.మౌర్యుల కాలంలో పర్యటించిన విదేశీ యాత్రికుడు మెగస్తనీసు పేర్కొన్న 30దుర్గాలలో మూడు దుర్గాలు కదంబపూర్, ధూళికట్ట,పెద్దబోంకూరులో ఉన్నాయని,శాతవాహనుల రాజధాని కోటిలింగాలలో లభించిన నాణాలు పెద్దబొంకూర్,దూళికట్టలో కూడా దొరికాయని విద్యార్థులకు వారు వివరించారు. జిల్లాలోని ప్రముఖమైన ప్రదేశాల వివరాలను,వాటి చిత్రపటాలను విద్యార్థులకు తెలియజేశారు. రెండువేల అయిదువందల యేళ్ళక్రితం నాటి శాతవాహన కాలానికి చెందిన నాణేలు,క్రీస్తు శకం నాల్గవ శతాబ్దం నుంచి ఆరవ శతాబ్దం వరకు తేలుకుంట గ్రామం వద్ద లభించిన విష్ణు కుండినుల నాణాలు,బ్రిటిషర్లు భారత దేశాన్ని పరిపాలించే సమయంలో విడుదల చేసిన నాణేలను విద్యార్థులకు చూపించి అప్పటి సాంస్కృతిక, సామాజిక పరిస్థితులను వివరించారు.అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం,వివి ప్యాట్ ద్వారా ఎన్నికల్లో ఓటు వేసే విధానాన్ని,ఎన్నికలలో మనకు నచ్చిన అభ్యర్థి పేరు పక్కన ఉన్న బటన్ నొక్కగానే సౌండ్ వస్తుందని,వివి ప్యాట్ స్క్రీన్ పై ఓటరు ఓటు వేసిన అభ్యర్థి పేరు చిహ్నంతో కూడిన స్లిప్పు కొన్ని సెకండ్ల పాటు కనిపించి డబ్బాలో స్టోర్ అవుతుందని కలెక్టరేట్ సిబ్బంది విజయ్ విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో నోబెల్ హై స్కూల్ ఉపాధ్యాయురాలు బెజ్జంకి రాధిక, విద్యార్థిని,విద్యార్థులు,రెవెన్యూ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.




Muthoot Finance
గోల్డ్ లోన్ మేళా
22న ఫిబ్రవరి 2024
గ్యారంటీ బహుమతి
గోల్డ్ లోన్ తో*
గోల్డ్ లోన్ తీసుకోవడానికి ఉత్తమమైన సమయం ఇప్పుడు!
5% క్యాష్‌బాక్ వడ్డీ చెల్లింపు పై*
ఈ రోజే మీకు దగ్గరలో ఉన్న బ్రాంచ్‌ని సందర్శించండి 1800 202 1212
*Terms & conditions apply. For more details, visit: www.muthootfinance.com/gold-loan
A Muthoot M George Enterprise

# ప్రకాశంలో ఏడో జాబితా ప్రకంపనలు

ఒంగోలు : వైసీపీ ఏడో లిస్టు ఉమ్మడి ప్రకాశం జిల్లా రాజకీయాలను ఉలిక్కిపడేల చేసింది. రెండు నియోజకవర్గాల్లో ఇద్దరు ముఖ్యులను పక్కన పెట్టడమేకాకుండా.. అనూహ్యంగా కొత్తవారికి ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించడంహాట్‌టాపిక్‌గా మారింది. కందుకూరు ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డికి సీటుదక్కదనే ప్రచారం ఎప్పటినుంచో ఉన్నా పర్చూరు వద్దనుకున్న ఆమంచికి ఎలాంటిప్రత్యామ్నాయం చూపకపోవడమేచర్చకు తావిస్తోంది.కేవలం రెండు పేర్లతోవిడుదలైన వైసీపీ ఏడో లిస్టు అధికార వైసీపీలో విస్తృత చర్చకు దారితీస్తోంది. ఒక దెబ్బకు రెండు పిట్టలన్నట్లు ఒక్క జాబితాలో ఇద్దరు నేతలు,మూడు నియోజకవర్గాల సమస్యను సెటిల్ చేసింది వైసీపీ.. ఐతే ఈ మార్పులు నియోజకవర్గాల్లో ఎలాంటి ఎఫెక్ట్ చూపుతుందనేదే ఇప్పుడు ఆసక్తికరంగామారింది. సీటు దక్కని ఇద్దరు కూడా ప్రముఖులే కావడంతో రాజకీయంగా వారుఎలాంటి స్టెప్ తీసుకుంటారనే ఉత్కంఠ రేపుతోంది.చడీచప్పుడు లేకుండా వైసీపీవిడుదల చేసిన ఏడో జాబితాలో పర్చూరు ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహన్ కందుకూరు ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి సీట్లు కోల్పోయారు. ఇందులోమహీధర్‌రెడ్డికి ఈ సారి చాన్స్ లేనట్లేనని తొలి నుంచి ప్రచారంజరుగుతోంది. ఐతే ఆయన స్థానంలో ఎవరు వస్తారనేదే ఇన్నాళు సస్పెన్స్ ఇప్పుడు ఆ ఉత్కంఠ తొలగిపోయింది.మహీధర్‌రెడ్డి స్థానంలో నెల్లూరుజిల్లాకు చెందిన విద్యా సంస్థల అధినేత, బీసీ సామాజిక వర్గానికి చెందినఅరవింద యాదవ్‌ను తెరపైకి తేవడం సంచలనం సృష్టిస్తోంది.ఇప్పటివరకునియోజకవర్గానికి పరిచయం లేని అరవిందను.. కేవలం బీసీ.. అందునా యాదవసామాజికవర్గం కోణంలో సీటు కేటాయించడం వెనుక ప్రత్యేక వ్యూహం దాగుందనిఅంటున్నారు పరిశీలకులు. అంతేకాకుండా.. కొత్త ఇన్‌చార్జిని ప్రకటించేసమయంలో ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి, అరవింద కలిసివున్న ఫొటో బయటపెట్టడం కూడావ్యూహమే అంటున్నారు. అరవింద వైసీపీలో చేరినప్పుడు తనను పిలిచారని? తీరాతనకు తెలియకుండా తన నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమించారని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు మహీధర్‌రెడ్డి.1989 నుంచి కందుకూరు నియోజకవర్గంలో రాజకీయాలుచేస్తున్న మహీధర్‌రెడ్డి.. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఇప్పుడుసడన్‌గా తప్పుకోమని పార్టీ ఆదేశించడంతో ఆయన భవిష్యత్‌పై రకరకాల ఊహాగానాలువినిపిస్తున్నాయి. నియోజకవర్గంలో పటిష్టమైన ఓటు బ్యాంకు ఉన్నమహీధర్‌రెడ్డి పార్టీ ఆదేశాల ప్రకారం నడుచుకుంటారా? లేక ప్రత్యామ్నాయంచూసుకుంటారా? అనేది ఆసక్తి రేపుతోంది. తనకు సీటు దక్కదనే ప్రచారం మొదలైననుంచి రామాయపట్నం పోర్టు నిర్వాసితులతో కలిసి ఆందోళన బాటపట్టినమహీధర్‌రెడ్డి పరోక్షంగా ధిక్కార స్వరం వినిపిస్తున్నట్లేననిఅంటున్నారు.ఇదేవిధంగా పర్చూరులో మార్పు కూడా విస్తృత చర్చకు దారితీసింది.వాస్తవానికి పర్చూరులో ఇన్‌చార్జిగా ఉన్న చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచికృష్ణమోహన్ తొలి నుంచి ఆ బాధ్యతలపై విముఖంగానే ఉన్నారు. తన సొంతనియోజకవర్గం చీరాల మళ్లీ కేటాయించాలని ఎప్పటి నుంచో కోరుతున్నారు. పర్చూరులో టీడీపీ.. ఆ పార్టీకి అనుకూలంగా కమ్మ సామాజిక వర్గం బలంగాఉండటంతో? అక్కడ గెలుపు అంత ఈజీ కాదని గ్రహించిన ఆమంచి ఎప్పటి నుంచో సీటుమారేందుకు ప్రయత్నిస్తున్నారు. ఐతే చీరాలలో సిట్టింగ్ ఎమ్మెల్యే కరణంబలరాం కారణంగా కృష్ణమోహన్ ఆశలు ఫలించలేదు. పేరుకు పర్చూరు ఇన్‌చార్జిగాపనిచేస్తున్నా ఆయన మనసంతా చీరాల చుట్టూనే తిరుగుతుండటంతో కొత్త వారికిబాధ్యతలు అప్పగించింది వైసీపీ.. ఐతే అనూహ్యంగా ఎవరూ ఊహించని విధంగాఅమెరికాలో ఉన్న టీడీపీ మాజీ నేత యెడం బాలజీకి పర్చూరు ఇన్‌చార్జిగానియమించడం క్యాడర్‌ను ఆశ్చర్యానికి గురిచేసింది.2014లో చీరాల వైసీపీఅభ్యర్థిగా పోటీ చేసిన యెడం బాలాజీ? ఆ ఎన్నికల్లో ఓటమితో టీడీపీలోచేరారు. గత ఎన్నికల్లో టీడీపీ టికెట్ దక్కకపోవడంతో వ్యాపార రీత్యాఅమెరికా వెళ్లిపోయారు. ప్రస్తుతం స్థానిక రాజకీయాలకు దూరంగా ఉన్నబాలాజీని గుర్తు చేసుకుని మరీ పిలిపించి ఇన్‌చార్జి సీటు కట్టబెట్టారుసీఎం జగన్. పర్చూరులో కమ్మ సామాజిక వర్గం తర్వాత కాపు సామాజిక వర్గంఎక్కువగా ఉంటుంది. కాపులతోపాటు ఎస్సీ, ఎస్టీల ఓట్లు తమ పార్టీకి పడతాయనేఅంచనాతో యెడం బాలాజీని రంగంలోకి దింపారు సీఎం జగన్‌ఈ రెండు మార్పులతోప్రకాశం రాజకీయంపై హాట్ హాట్ డిబేట్ జరుగుతోంది. కందుకూరులో సీనియర్‌నేతను తప్పించడం? పర్చూరు నుంచి ఆమంచికి విముక్తి కల్పించి ఇంకా ఎక్కడాసీటు కేటాయించకపోవడంతో చీరాల రాజకీయం గరం గరంగా మారే అవకాశాలు ఎక్కువగాఉన్నాయంటున్నారు. చీరాల నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆమంచి గతఎన్నికల్లో ఓడిపోయారు. తనకు బలమైన వర్గం ఉన్న చీరాల నుంచే మళ్లీ గెలవాలనిబలంగా కోరుకుంటున్న కృష్ణమోహన్.. పర్చూరు ఇన్‌చార్జిగా ఉన్నా.. చీరాలరాజకీయాల్లో తలదూర్చేవారు. దీంతో అక్కడి సిట్టింగ్ ఎమ్మెల్యే కరణంవర్గీయులతో పలుమార్లు వివాదాలు జరిగాయికొన్నాళ్లుగా ఈ తగాదాలు పెద్దగా లేకపోయినా ఇప్పుడు ఆమంచి ఖాళీ అవడంతో చీరాలలో మళ్లీ గ్రూప్ ఫైట్‌తప్పదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరోవైపు ఆమంచి సోదరుడు స్వాములుఇక్కడి నుంచి జనసేన తరపున పోటీ చేయనున్నారనే ప్రచారం కూడా హీట్‌పుట్టిస్తోంది. స్వాములు పోటీ చేస్తే.. ఆమంచి కృష్ణమోహన్ ఎలాంటి వైఖరితీసుకుంటారు? ఆయన వైసీపీలో కొనసాగుతారా? లేక సోదరుడికి బాసటగానిలుస్తారా? అనేది తేలాల్సివుంది. మొత్తానికి రెండు మార్పులు ప్రకాశంజిల్లా రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయంటున్నారు పరిశీలకులు.

# విశాఖకు ఎప్పుడు నాన్ లోకలేనా....

విశాఖపట్టణం : ఏపీలో విశాఖ పార్లమెంట్ స్థానం కీలకం. కానీ స్థానికేతరులే అక్కడ ఎంపీగాఎన్నిక కావడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఎన్నికల్లో కూడా స్థానికేతరులేఅభ్యర్థులుగా ఉన్నారు. టిడిపి నుంచి బాలకృష్ణ చిన్నల్లుడు భరత్, వైసిపినుంచి బొత్స ఝాన్సీ లక్ష్మి పోటీ చేయడం దాదాపు ఖాయంగా తేలింది. ఒకవేళపొత్తులు భాగంగా బిజెపికి సీటు ఇచ్చినా.. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలుపురందేశ్వరి బరిలో దిగే అవకాశం ఉంది. అయితే ఆమె సైతం స్థానికేతురాలుకావడం విశేషం.ఇటీవల విశాఖలో కొన్ని సంఘాలు స్థానిక అంశం తెరపైకితెచ్చినా.. రాజకీయ పార్టీలు లైట్ తీసుకున్నాయి. స్థానికేతురులకేటిక్కెట్లు కట్టబెట్టాయి.విశాఖ ఎంపీగా బాట్టం శ్రీరామమూర్తి చివరి లోకల్ కాండేట్ గా నిలిచిపోయారు. అటు తరువాత స్థానికేతురులే ఎంపీలుగా పోటీచేయడం, ప్రాతినిధ్యం వహించడం ఆనవాయితీగా వస్తోంది. కళాబంధు టి.సుబ్బిరామిరెడ్డి, ఎంవివిఎస్ మూర్తి, నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి,పురందేశ్వరి, కంభంపాటి హరిబాబు, ప్రస్తుత సిట్టింగ్ ఎంపి ఎంవివిసత్యనారాయణ.. ఇలా అందరూ స్థానికేతరులే. వైసీపీ ఆవిర్భావం తర్వాత 2014ఎన్నికల్లో విశాఖ ఎంపీ అభ్యర్థిగా విజయమ్మ పోటీ చేసి ఓడిపోయారు.అయితేవిశాఖ ఎంపీగా ఎక్కువగా కమ్మ సామాజిక వర్గం వారి ప్రాతినిధ్యం వహించడంవిశేషం. ఎంవివిఎస్ మూర్తి, కంభంపాటి హరిబాబు, పురందేశ్వరి, సిట్టింగ్‌ఎంపీ సత్యనారాయణ.. వీరంతా కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారే. రెడ్డిసామాజిక వర్గానికి చెందిన నేదురు మల్లి జనార్దన్ రెడ్డి,సుబ్బిరామిరెడ్డిలు సైతం ఎంపీలుగా ఎన్నికయ్యారు. అయితే వైసిపి విజయనగరంజిల్లాకు చెందిన బొత్స ఝాన్సీ లక్ష్మి అనూహ్యంగా ఎంపిక చేసింది. ఆమెనుస్థానికురాలుగా ప్రమోట్ చేస్తోంది. అటు టిడిపి నుంచి వచ్చిన భరత్ ను మాత్రం స్థానికేతరుడుగా చిత్రీకరిస్తోంది. అయితే ఆమె విజయనగరం ఎంపీగా,జిల్లా పరిషత్ చైర్మన్ గా కూడా వ్యవహరించారు. అటువంటి ఆమె విశాఖకు లోకల్‌ఎలా అవుతారని టిడిపి శ్రేణులు ప్రశ్నిస్తున్నాయి.భరత్ గీతం విద్యాసంస్థలఅధినేత. మాజీ ఎంపీ ఎంవివి ఎస్ సత్యనారాయణ మనుమడు. ఈ కుటుంబం గత ఐదుదశాబ్దాలుగా విశాఖలోనే స్థిర నివాసం ఏర్పాటు చేసుకుంది. రాజమండ్రి నుంచివలస వచ్చింది. ఇక్కడే ఉంటూ వస్తున్న భరత్ ఎలా స్థానికేతరుడు అవుతాడనిటిడిపి శ్రేణులు ప్రశ్నిస్తున్నాయి. కానీ వైసిపి ఒక వ్యూహాత్మకంగాముందుకు సాగుతోంది. ఇప్పటివరకు రెడ్డి, కమ్మ సామాజిక వర్గాలకు అవకాశంఇచ్చారని.. ఈసారి మాత్రం కాపులకు ప్రాధాన్యం ఇచ్చి ఓట్లు వేయాలని ప్రజలనుకోరుతోంది. అయితే 2014లో సైతం వైఎస్ విజయమ్మ వైసీపీ అభ్యర్థిగా పోటీచేశారు. కడప నుంచి దిగుమతి చేసుకున్నారని.. విశాఖలో రాయలసీమ సంస్కృతిపెరుగుతుందని టిడిపి నేతలు ప్రచారం చేశారు. దీంతో విజయమ్మకు ఓటమితప్పలేదు. ఇప్పుడు బొత్స ఝాన్సీ లక్ష్మి విషయంలో కూడా అదే తరహా ప్రచారంసాగుతోంది. బొత్స హవా విశాఖలో పెరుగుతుందని సొంత పార్టీ శ్రేణులే ఆందోళనచెందుతున్నాయి. ఈ తరుణంలో ఝాన్సీ లక్ష్మి గెలుపు పై అనుమానాలు ఉన్నాయి. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# బిజెపిలోని ప్రో టిడిపి నేతలు

నెల్లూరు : తెలుగుదేశం పార్టీ ఎన్డీఏలోకి ఎంట్రీ దాదాపు ఖరారు అయ్యింది. వచ్చేవారంఎన్డీఏలోకి టిడిపి చేరుతుందని ప్రచారం జరుగుతోంది. అటు తరువాత చంద్రబాబుఢిల్లీ పయనమవుతారని తెలుస్తోంది. పవన్ సైతం హస్తినబాట పడతారని సమాచారం. ఈనేపథ్యంలో టిడిపి ఎన్డీఏలోకి ఎంట్రీ లాంఛనమేనని తెలుస్తోంది. దీంతోబిజెపిలోని ప్రో టిడిపి నేతలు ఎవరికి వారుగా పావులు కదుపుతున్నారు. గతఎన్నికల్లో టిడిపి ఓటమి తరువాత నలుగురు రాజ్యసభ సభ్యులు బిజెపిలోకివెళ్లారు. చంద్రబాబు దగ్గరుండి వారిని బిజెపిలోకి పంపించారని ప్రచారంజరిగింది. ఇందులో చంద్ర బాబుకు అత్యంత సన్నిహితులైన సీఎం రమేష్, సుజనాచౌదరి ఉన్నారు. బిజెపితో తెలుగుదేశం పార్టీ పొత్తు వ్యవహారం వెనుకప్రధానంగా ఉన్నది వీరిద్దరేనని తెలుస్తోంది.రెండు పార్టీల మధ్య చర్చలు,సీట్ల సర్దుబాటు విషయంలో సైతం వీరే కీలకంగా వ్యవహరించినట్లు సమాచారం.ఒకవేళ తెలుగుదేశం పార్టీతో బిజెపి పొత్తు కుదరకపోతే బయటకు వచ్చేది కూడా ఈఇద్దరే. అయితే ఎన్డీఏలోకి టిడిపి ఎంట్రీ ఖాయం కావడంతో ఈ ఇద్దరు ఎంపీలుగా పోటీ చేసేందుకు పావులు కదపడం ప్రారంభించారు.2014 ఎన్నికల్లో ఈ ఇద్దరునేతలు టిడిపిలో కీలకంగా వ్యవహరించారు. స్వతహాగా పారిశ్రామికవేత్తలు అయినఈ ఇద్దరు టిడిపికి ఆర్థిక వనరులను సమకూర్చారు. రాష్ట్రస్థాయిలో సమన్వయబాధ్యతలు తీసుకున్నారు. ఆ ఎన్నికల్లో టిడిపి గెలుపు పొందడంతో చంద్రబాబుకుఅత్యంత సన్నిహితులుగా మారారు. క్యాబినెట్ మంత్రులకు మించి హోదావెలగబెట్టారు. కొద్ది రోజులకే రాజ్యసభ సభ్యులుగా ఎన్నికయ్యారు. అయితే గతఎన్నికల్లో బిజెపిని విభేదించిన టిడిపి.. ఘోర పరాజయం చవిచూసింది. దీంతో ఈఇద్దరు చంద్రబాబు రాజకీయ ప్రయోజనాలను కాపాడేందుకు బిజెపిలో చేరారు అన్నదిఒక ప్రచారం. అందుకు తగ్గట్టుగానే గత నాలుగున్నర సంవత్సరాలుగా వారివ్యవహార శైలి ఉంది. ఇప్పుడు బిజెపితో టిడిపి చేతులు కలపనుండడంతో వీరిఆనందానికి అవధులు లేకుండా పోతున్నాయి. పొత్తులో భాగంగా ఎక్కువ పార్లమెంట్ స్థానాలను బిజెపి కోరుకుంటుంది. అదే జరిగితే బిజెపి ఆశావహులుగా సీఎంరమేష్, సుజనా చౌదరి ఉండడం ఖాయం. వీరిద్దరి విషయంలో చంద్రబాబు సైతంఎటువంటి అడ్డు చెప్పరు. వారు బిజెపిలో ఉన్న టిడిపి ప్రయోజనాలేకోరుకుంటారని చంద్రబాబు కు తెలుసు. అందుకే వారిద్దరు సైతం తమకుశ్రేయస్కరమైన లోక్ సభ స్థానాలను ఎంపిక చేసే పనిలో పడ్డారు. పొత్తులోభాగంగా వారి ఆశించిన సీట్లు బిజెపికి ఇచ్చేందుకు చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇస్తారు. ఈ నేపథ్యంలో సీఎం రమేష్ విజయవాడ కానీ, గుంటూరు నుంచి కానీ పోటీ చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అటు సీఎం రమేష్ సైతం ఏదోఒక నియోజకవర్గం నుంచి బరిలో దిగాలని చూస్తున్నారు. మొత్తానికైతేబీజేపీలోని ప్రో టిడిపి నేతల్లో మాత్రం పొత్తుల సందడి నెలకొంది. తమకుపదవులు తప్పకుండా వస్తాయని వారు ఆనందంతో ఉన్నారు. మరి ఏం జరుగుతుందోచూడాలి.

# సొంత జిల్లాలో బొత్సకు షాక్?



విజయనగరం : బొత్స అనుచరులే పార్టీలో ఇమడలేని పరిస్థితులు ఉంటే, ఎలా అంటూ చర్చజరుగుతోంది. ఓ విధంగా పిల్లా విజయ్‌కుమార్, అవనాపు విజయ్ పార్టీనివీడితే సిట్టింగ్ ఎమ్మెల్యే కోలగట్ల కన్నా, మంత్రి బొత్సకే పెద్దమైనస్‌గా చెబుతున్నారు. అనుచరులను కాపాడుకోలేకపోయారనే అపప్రదను మంత్రిమూటగట్టుకోవాల్సివస్తుందని అంటున్నారు.సొంత జిల్లాలో బొత్సకు షాక్... వైసీపీకి దూరమవుతున్న ప్రధాన అనుచరులు..రాష్ట్ర మంత్రి బొత్సకు సొంతజిల్లాలో ఎదురుదెబ్బలు తగులుతున్నాయా? వైసీపీలో రాష్ట్ర స్థాయిలో చక్రంతిప్పుతున్న మంత్రి.. జిల్లాలో తన ముఖ్య అనుచరులనుకాపాడుకోలేకపోతున్నారా? రెండు దశాబ్దాలుగా మంత్రికి వీరవిధేయులుగాకొనసాగిన వారు.. ఇప్పుడు పార్టీకి గుడ్‌బై చెప్పడానికి కారణవేంటి? మంత్రిపట్టు తగ్గుతుందా? ఆయన ప్రత్యర్థుల బలం పెరుగుతుందా?విజయనగరం జిల్లారాజకీయాల్లో పెనుమార్పులు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా జిల్లా కేంద్రంవిజయనగరం రాజకీయం హాట్ హాట్‌గా మారుతుంది. మరీ ముఖ్యంగా రాష్ట్ర మంత్రిబొత్సకు షాక్ తగిలేలా.. విజయనగరం ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ కోలగట్లచక్రం తిప్పడం హాట్‌టాపిక్ అవుతోంది. కోలగట్ల దెబ్బకు బొత్స అనుచరులుపార్టీలో ఇమడలేక.. టీడీపీ కండువా కప్పుకోడానికి సిద్ధమవడం విజయనగరంరాజకీయాల్లో విస్తృత చర్చకు దారితీస్తోంది.విజయనగరం జిల్లాలో మంత్రిబొత్స కుటుంబానిదే ఆధిపత్యం. రాష్ట్ర స్థాయిలోనూ వైసీపీలో బొత్స మాటలకుఎదురులేదు. కానీ, ప్రస్తుతం రాజకీయం మారుతున్నట్లు కనిపిస్తోంది. బొత్సహవాకు బ్రేకులు పడేలా.. ఆయన అనుచరులకు చెక్ చెప్పేలా పార్టీలో మరో వర్గంబలోపేతమడం ఆసక్తికరంగా మారుతోంది. విజయనగరం పట్టణంలో బొత్స మార్క్‌లేకుండా చేయడానికి అన్నట్లు.. బొత్స ప్రధాన అనుచరులకు పార్టీ నుంచిపొమ్మని పొగబెట్టడం చూస్తుంటే.. జిల్లాలో బొత్సకు స్పీడ్‌కు బ్రేకులుపడుతున్నాయా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.విజయనగరం అసెంబ్లీనియోజకవర్గంలో మంత్రి బొత్స వర్గంగా చెప్పుకునే పిల్లా విజయ్‌కుమార్,అవనాపు విజయ్‌తోపాటు ఇతర ద్వితీయ శ్రేణి నాయకులు సుమారు 10వేల మందికార్యకర్తలతో సహా టీడీపీలోకి వెళ్లనున్నట్లు బహిరంగంగా ప్రకటించారు.విజయనగరం పట్టణంలో పిల్లా, అవనాపు కుటుంబాలకు భారీ అనుచర గణం ఉంది.బొత్సకు ప్రధాన అనుచరుడిగా పిల్లా విజయ్‌కుమార్‌కు ప్రత్యేక గుర్తింపుఉంది. ఇక అవనాపు విజయ్.. వైసీపీ పార్టీ ప్రారంభించిన తర్వాత జిల్లాలో ఆపార్టీ జెండా పట్టుకున్న తొలి నాయకుడు.మంత్రి బొత్స, డిప్యూటీ స్పీకర్‌కోలగట్ల కూడా అవనాపు విజయ్ తర్వాతే పార్టీలోకి వచ్చారు. తొలి నుంచివిజయనగరం ఎమ్మెల్యే, మేయర్ పదవులపై ఆశలు పెట్టుకున్న అవనాపు సోదరులకు..పార్టీ అధికారంలోకి వచ్చాక మింగుడు పడని పరిస్థితులు ఏర్పాడ్డాయి. పిల్లావిజయ్‌కుమార్ కూడా నగరంలో పట్టు కోసం ఎంతగానో ప్రయత్నించారు. కానీ, 2019ఎన్నికల తర్వాత సీన్ మారిపోయింది. సిట్టింగ్ ఎమ్మెల్యేగా కోలగట్లఆధిపత్యం ముందు వీరిద్దరూ తేలిపోయారు. కోలగట్ల అధికారం ముందు నిలబడలేని ఈఇద్దరు బొత్స అండదండల కోసం ప్రయత్నించినా.. వర్క్ అవుట్ కాలేదు.పార్టీలో కోలగట్ల మాటే చెల్లుబాటయ్యే పరిస్థితులు ఏర్పడటంతో పిల్లావిజయ్‌కుమార్, అవనాపు విజయ్‌లు మేయర్ కాదుకదా, కనీసం కార్పొరేటర్లుగాకూడా ఎన్నిక కాలేకపోయారు.మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో స్వంత్రంగాపోటీ చేద్దామని భావించినా, బొత్స హామీతో వెనక్కుతగ్గారు. కానీ, ఆ ఎన్నికలతర్వాత వీరి పరిస్థితి మరింత అధ్వానంగా తయారైందని చెబుతున్నారు. తన మాటనుధిక్కరించారనే కారణంతో కోలగట్ల మరింత ఇబ్బందులకు గురిచేయడంతో అధికారపార్టీలో ఉన్నా, ఎలాంటి గుర్తింపు లేక అసంతృప్తితోనే ఇన్నాళ్లు గడిపారు.ఇక ఎన్నికలు దగ్గరపడటంతో తమ సత్తా ఏంటో చూపుతామంటూ సవాల్ చేస్తున్నారు.ఏకంగా నగరంలో తమ ప్రధాన అనుచరులను పోగేసి 50 వార్డుల్లో 10 వేల మందితోటీడీపీలో చేరుతున్నామంటూ అల్టిమేటం జారీ చేశారు.పిల్లా విజయ్‌కుమార్,అవనాపు విజయ్ వంటివారు ద్వితీయ శ్రేణి నాయకులైనా.. బొత్స ప్రధానఅనుచరులు కావడంతో వారు పార్టీ వీడుతున్నారనేటాక్.. జిల్లాలో విస్తృతచర్చకు దారితీసింది. బొత్స అనుచరులే పార్టీలో ఇమడలేని పరిస్థితులు ఉంటే,ఎలా అంటూ చర్చ జరుగుతోంది. ఓ విధంగా పిల్లా విజయ్‌కుమార్, అవనాపు విజయ్‌పార్టీని వీడితే సిట్టింగ్ ఎమ్మెల్యే కోలగట్ల కన్నా, మంత్రి బొత్సకేపెద్ద మైనస్‌గా చెబుతున్నారు. అనుచరులను కాపాడుకోలేకపోయారనే అపప్రదనుమంత్రి మూటగట్టుకోవాల్సివస్తుందని అంటున్నారు.ఇక ఈ ఎపిసోడ్‌తో జిల్లాలోటీడీపీకి.. సీనియర్ నేత అశోక్ గజపతికి ఊపు వచ్చినట్లు కనిపిస్తోంది. గతఎన్నికల్లో అశోక్ కుమార్తె అదితి గజపతిరాజు విజయనగరం నుంచి పోటీ చేసిఓడిపోయారు. ఈసారి మళ్లీ అదితి పోటీ చేయనున్నారు. ఇప్పటికే విస్తృతంగాప్రచార కార్యక్రమాలు చేస్తున్నారు. ఇద్దరూ బలమైన బీసీ నేతలు ఆమెకుచేదోడుగా నిలవనుండటం శుభ సూచకంగా భావిస్తున్నారు టీడీపీ నేతలు.

# జగన్ ఎన్నికల్లో హింసను ప్రోత్సహిస్తున్నారా...

తిరుపతి : వైఎస్‌ఆర్‌సీపీ అధినేత, సీఎం జగన్ రెండో సారి గెలిచేందుకు ఎన్నికల ప్రచారవ్యూహం భిన్నంగా ఉంది. సిద్ధం అనే పేరుతో క్యాంపెయిన్ ప్రారంభించియుద్ధానికి సిద్ధం కావాలని క్యాడర్ కు పిలుపునిస్తున్నారు. చొక్కాలు మడతపెట్టే సమయం వచ్చిందని .. మీరే నా సైన్యమని వాలంటీర్ల సభలోవ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి జగన్ ఇస్తున్న పిలుపులు.. ఆయన ప్రచారవ్యూహం చూస్తూంటే.. ఎన్నికల యుద్ధం పేరుతో క్యాడర్ ను రెచ్చగొడుతున్నారని.. హింసాత్మక ఎన్నికలకు ప్రిపేర్ చేస్తున్నారన్నవిమర్శలు విపక్షాల నుంచి అంతకంతకూ పెరుగుతున్నాయి. దానికి తగ్గ పరిణామాలుఒకటొకరిగా వెలుగులోకి వస్తూండటంతో.. వైసీపీ వ్యూహం భయపెట్టి ఎన్నికల్లోగెలవడం అనేనని.. మీరు చొక్కాలు మడతేస్తే మేం కుర్చీ మడతపెడతామనివిపక్షాలు అంటున్నాయి. సాధారణంగా అధికారంలో ఉండే పార్టీ యుద్ధానికి వెళుతున్నట్లుగా ఎన్నికలకు వెళ్లదు. ఎందుకంటే ప్రజాస్వామ్యంలో పోటీరెండు పార్టీల మధ్య జరుగుతున్నట్లుగా కనిపిస్తుంది కానీ.. అసలు విజేతలుప్రజలే. ప్రజలు ఎవరు కావాలనుకుంటే వారిని గెలిపిస్తారు. అధికారంలో ఉన్నపార్టీ తమ పాలనపై ప్రజాతీర్పు ఇవ్వాలని వెళ్తుంది. అదే దిశగా ప్రచారంచేస్తుంది. కానీ వైఎస్‌ఆర్సీపీ అసలు విషయం కన్నా యుద్ధానికి సిద్ధమన్నట్లుగా ప్రచారం చేస్తోంది. కూటమిగా కట్టి మిగిలిన పార్టీలన్నీవస్తున్నాయని.. మిమ్మల్ని నమ్ముకుని ఒక్కడిగా ఉన్నానని జగన్ మోహన్ రెడ్డిసభల్లో చెబుతున్నారు. తనకు రక్షణగా ఉండాలంటున్నారు. తన కోసం యుద్ధంచేయాలంటున్నారు. క్యాడర్ తో ఏర్పాటు చేసిన సిద్ధం సభల్లో.. అవేచెబుతున్నారు. వాలంటీర్లతో ఏర్పాటు చేసిన సభలో మరో అడుగు ముందుకేశారు.చొక్కాలు మడత పెట్టాలని పిలుపునిచ్చారు. అంటే దాడులు చేయడానికి కూడాసిద్ధపడాలన్న అర్థం అందులో ఉందని ఎవరికైనా సులువుగా అర్థమవుతుంది.ఎన్నికల యుద్ధంలో చొక్కాలు మడత పెట్టాలనడంపై విపక్షాల నుంచి విమర్శలువస్తున్నాయి. అయినా ఈ డోస్ ను సీఎం జగన్ పెంచుకుంటూ వెళ్లే అవకాశాలుఉన్నాయి. సీఎం జగన్ ప్రకటనలు, హింసాత్మక ఎన్నికల అంశంపై చర్చ జరుగుతున్న సమయంలోనే ఏపీ టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్నటెక్కలిలో స్థానిక ఎన్నికలు నిర్వహించిన తీరును వివరిస్తూ.. ఓ ఆడియో టేప్వెలుగులోకి వచ్చింది. ఎమ్మెల్సీ తాము ఏ విధంగా పంచాయతీ ఎన్నికలు గెలిచామో వివరించారు. వ్యూహాత్మకంగా అచ్చెన్నాయుడు స్వగ్రామంలో దాడులు చేసి..రివర్స్ లో అచ్చెన్నాయుడుపై కేసులు పెట్టి ఆయనను అరెస్ట్ చేసి..నియోజకవర్గం అంతా భయానక వాతవరణం ఏర్పాటు చేశారు. తర్వాత టీడీపీజడ్పీటీసీ అభ్యర్థులపై రౌడీషీట్లు ఓపెన్ చేసి.. ఇంట్లో నిర్బంధించిఎన్నికలను ఏకపక్షంగా నిర్వహించుకున్నారు. ఫలితంగా 55 పంచాయతీలే వస్తాయనితేలిన చోట... ఓ పది ఇరవై తప్ప అన్ని పంచాయతీలను.. జడ్పీటీసీలనుగెల్చుకున్నారు. అంటే భయపెట్టి.. పోలీసుల్ని దుర్వినియోగం చేసి ఎన్నికలునిర్వహించారు. ఈ ఆడియో టేప్ వైరల్ అయింది. అందులో ఒక్క శాతం కూడా అబద్ధం లేదని.. టెక్కలిలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగిన తీరును చూసిన ఎవరికైనాఅర్థమవుతుంది. ఇదే వ్యూహాన్ని స్థానిక ఎన్నికల్లో రాష్ట్రమంతా పాటించారు.వచ్చే ఎన్నికలు చాలా హింసాత్మకంగా ఉంటాయని చాలా మంది రెండేళ్లుగా అంచనావేస్తున్నారు. దానికి కారణాలు కూడా చెబుతున్నారు. గత రెండేళ్లుగా ఏపీలోపోలీసు వ్యవస్థ పని తీరుపై ఎన్ని విమర్శలు వచ్చాయో లెక్కలేదు. చివరికితిరుపతి ఉపఎన్నికలు నిర్వహించిన తీరుపై తీవ్ర విమర్శలు వచ్చాయి. చివరికిఎన్నికల కమిషన్ విచారణకు ఆదేశించడంతో అన్ని వివరాలు బయటకు వచ్చాయి.కొన్ని వేల నకిలీ ఓట్లతో ఎన్నికలు నిర్వహించారు. అధికార పార్టీ, నేతలుప్రోద్బలంతో జరిగినవే ఇవన్నీ అని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.ఏకపక్షంగా గెలిచే చోట కూడా ఇంత భారీగా అక్రమాలకు పాల్పడటం అంటే.. చిన్నవిషయం కాదని.. లోతైన కుట్ర ఉందన్న అనుమానాలు విపక్ష నేతలు వ్యక్తంచేస్తున్నారు. ఏపీలో పోలీసు వ్యవస్థ వ్యవహారశైలి అత్యంత వివాదాస్పదంగామారింది. వైసీపీ నేతలు ఎన్ని చట్టాలు ఉల్లంఘించినా చూసీ చూడనట్లుగాఉంటున్నారు. కానీ.. టీడీపీ సహా విపక్షాలపై మాత్రం విరుచుకుపడుతున్నారు. అంగళ్లలో చంద్రబాబు పర్యటన విషయంలో ఏం జరిగిదో అందరూ చూసినా టీడీపీనేతలపైనే కేసులు పెట్టారు.అదీ కూడా వందల మందిపై కేసులు పెట్టారు. తాజాగాఆ కేసుల్ని చూపించి పుంగనూరు నియోజకవర్గంలో వంద మందికి పైగా రౌడీషీట్లుతెరిచినట్లుగా చెబుతున్నారు. ఒక్క చోట కాదు.. రాష్ట్రం మొత్తం పోలీసులుపూర్తి ఏకపక్షంగా వ్యవహరి?సతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. గుంటూరు జిల్లా క్రోసూరులో వైసీపీ ఎమ్మెల్యే కొడుకు కర్రలతో రెండు వందల మందితో ర్యాలీచేసి విధ్వంసం సృష్టిస్తే.. పోలీసులు చూస్తూండిపోయారు. ఇలాంటివిలెక్కలేనన్ని జరిగాయి. టీడీపీ క్యాడర్‌పై కనీసం పాతిక వేల కేసులుపెట్టారని.. ఎన్నికల్లో వారిని బైండోవర్ చేయడానికి లేదా.. ఏజెంట్లుగాకూర్చోకుండా చేయడానికేనని అనుమానాలు బలంగా ఉన్నాయి. తెలుగుదేశం పార్టీ,జనసేన తమ కూటమిలో బీజేపీ ఉండాలని కోరుకుంటోంది ఆ పార్టీకి ఏదో భారీగా ఓటుబ్యాంక్ ఉందని కాదు. కేవలం ఎన్నికలు నిష్పాక్షికంగా జరుగుతాయన్ననమ్మకంతోనే. ఎన్నికల సంఘం కఠినంగా ఉంటే.. ఎన్నికలు పీస్ ఫుల్ గాజరిగిపోతాయి. కానీ వైసీపీ కూడా బీజేపీతో సన్నిహితంగా ఉంది. గత ఎన్నికలసమయంలో ఈసీ .. వైసీపీకి పూర్తి స్థాయిలో సహకరించిందన్న ఆరోపణలు ఉన్నాయి.ఎన్నికల కోడ్ రాగానే అధికారయంత్రాంగంలో డీజీపీ, సీఎస్ సహా కీలకఉద్యోగులంతా వైసీపీకి అనుకూలంగా వ్యవహరించేవారు వచ్చి చేరారని అప్పటిఎన్నికలను నిశితంగా పరిశీలించిన వారికి అర్థమవుతుంది. ఎలా చూసినాప్రజాస్వామ్యానికి ఎన్నికలు ప్రాణం. అందరూ స్వేచ్ఛగా ఓటు వేసినప్పుడేప్రజాస్వామ్యం బతుకుతుంది. హింసాత్మక ఎన్నికల ద్వారా ఫలితాలను ప్రభావితంచేయాలనుకోవడం.. వ్యవస్థల్ని దుర్వినియోగం చేయడం వంటివి ..ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదం అవుతాయి. ఓ పార్టీ చొక్కాలు మడతపెట్టమనిపిలుపునిస్తే.. తాము కుర్చీలు మడత పెడతామని మరో పార్టీ పిలుపునిచ్చింది. ఇది ఎలా చూసినా ప్రజాస్వామ్య ప్రక్రియ దారి తప్పడమే అవుతుంది.

# పిఠాపురం.. హాట్ సీట్


కాకినాడ : పిఠాపురం సీటు ఎందుకంత హాటు? ఇక్కడ గెలుపుపై పార్టీల ధీమా వెనుక కారణమేంటి? సిట్టింగ్ ఎమ్మెల్యేను తప్పించిన వైసీపీ.. పిఠాపురంలో వన్స్‌మోర్ నినాదంతో దూసుకుపోతుండగా, కూటమి కట్టిన టీడీపీ–జనసేన కూడావిజయంపై చాలా ధీమాగా ఉన్నాయి. పొత్తుల్లో ఏ పార్టీకి సీటు ఇచ్చినా విజయంమాత్రం పక్కా అంటున్నాయి. ఇలా రెండు పక్షాలు.. విజయంపై నమ్మకంపెంచుకోవడంతో పిఠాపురంలో పొలిటికల్ పిక్చర్ రక్తి కట్టిస్తోంది.ఉమ్మడితూర్పుగోదావరి జిల్లాలోని పిఠాపురం రాజకీయం వేడి పుట్టిస్తోంది. కాపు సామాజికవర్గం అధికంగా ఉన్న ఈ నియోజకవర్గానికి అధికార వైసీపీ, ప్రతిపక్ష టీడీపీ–జనసేన కూటమి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. కాపుల ఇలాఖాలో విజయంసాధించి.. ఆ వర్గంలో తన బలం చెక్కుచెదరలేదని నిరూపించుకోవాలని వ్యూహం రచిస్తోంది వైసీపీ. దీనికి తగినట్టుగానే సిట్టింగ్ ఎమ్మెల్యే పెండెందొరబాబు ను పక్కన పెట్టేసి.. కాకినాడ ఎంపీ వంగా గీతను బరిలోకి దింపాలనిప్లాన్ చేసింది. గతంలో పిఠాపురం నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన గీతకు ఇక్కడమంచి ఫాలోయింగ్ ఉండటంతో ఆమె విజయం నల్లేరుపై నడకగా భావిస్తోంది. ఐతేసిట్టింగ్ ఎమ్మెల్యే దొరబాబు సహకారం లేకుండా గీత విజయం సాధించగలరా? అన్నసందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఏదైనా సరే కాపు సామాజికవర్గం.. అందునా మహిళానాయకురాలు కావడంతో విక్టరీ కొట్టడం ఈజీ అని ధీమా ప్రదర్శిస్తోంది వైసీపీ.ఇక పిఠాపురం నుంచి జనసేనాని పవన్ పోటీ చేస్తారన్న ప్రచారం కూడాపిఠాపురంపై అంచనాలు పెంచేసింది. జనసేనాని సొంత సామాజికవర్గం ఎక్కువగాఉన్న పిఠాపురం అయితే ఈజీగా గెలుస్తారని ఆ పార్టీ భావిస్తోంది. ఇదే సమయంలోకాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం కూడా ఈ సీటు ఆశిస్తుం డటంతో పిఠాపురంవీఐపీ నియోజకవర్గంగా మారిపోయింది. పవన్ పోటీ చేయక పోయినా, 70వేల కాపులఓట్లు ఉన్న పిఠాపురం జనసేనకే కేటాయించాలని ఆ పార్టీ ఒత్తిడి చేస్తోంది.ఐతే ఈ సీటుపై ఎన్నో ఆశలు పెట్టుకున్న టీడీపీ ఎట్టి పరిస్థితుల్లోనూపిఠాపురం వదుకోకూడదనే పట్టుదల ప్రదర్శిస్తుండటంతో కూటమి రాజకీయంకాకరేపుతోంది. పిఠాపురంలో టీడీపీకి బలమైన ఓటు బ్యాంకు ఉంది. మాజీఎమ్మెల్యే వర్మ కూడా బలమైన నేత. 2009లో స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయినవర్మ.. 2014లో టీడీపీ టికెట్ నిరాకరిస్తే స్వంత్రంగా పోటీ చేసి గెలిచారు. ఇక గత ఎన్నికల్లో ఓడినా.. నాలుగున్నరేళ్లుగా పార్టీనికాపాడుకుంటూ వచ్చారు. ఈసారి ఎలాగైనా టీడీపీ సింబల్‌పై పోటీ చేసి గెలవాలనిబలంగా కోరుకుంటున్నారు వర్మ. పార్టీ తనను కాదని జనసేనకు కేటాయిస్తే.. స్వతంత్రంగా నైనా పోటీ చేస్తానని ఆయన అంతర్గతంగా చెబుతుండటం హీట్‌పుట్టిస్తోంది. జనసేనకు కేటాయించాల్సి వస్తే.. పవన్ మాత్రమే పోటీచేయాలని.. పవన్ గెలుపునకు సంపూర్ణంగా సహకరిస్తానని కూడా వర్మచెబుతుండటంతో పార్టీ డైలమాలో పడింది.ఇక ఇప్పటికే రాజోలు, రాజానగరం నుంచిపోటీ చేస్తామని జనసేనాని పవన్ ఇప్పటికే ప్రకటించారు. పిఠాపురంలో పవన్‌పోటీ చేస్తారని తొలుత ప్రచారం జరిగినా.. ప్రస్తుత పరిస్థితులు గమనిస్తేపవన్ మళ్లీ భీమవరం నుంచి పోటీకి దిగేలా కనిపిస్తోంది. ఇక ముద్రగడ జనసేనలో చేరతారా? లేదా? అన్న విషయంపై క్లారిటీ లేదు.టీడీపీ–జనసేన నేతలు ముద్రగడతో గతంలో సంప్రదించినా.. ముద్రగడ అడుగులు జనసేన వైపు ఇంకా పడలేదు.ఎన్నికల ముందు ముద్రగడ వస్తే.. ఆయనకు సీటు కేటాయిస్తారా? లేక ప్రచారానికే వాడుకుంటారా? అన్నది తేలాల్సివుంది.ఇదే సమయంలో జనసేన నుంచి పోటీకి యువనేతఉదయ శ్రీనివాస్ ఉవ్విళ్లూరుతున్నారు. ఐతే ఇక్కడ వర్మ లేదా పవన్ పోటీచేస్తేనే గట్టిపోటీ ఇవ్వగలరనే వాదన వినిపిస్తోంది. మరోవైపు టీడీపీ–జనసేన మధ్య పిఠాపురం సీటు విషయంలో సోషల్ మీడియాలో పెద్దఎత్తున యుద్ధంజరుగుతోంది.సహనం కోల్పోయి పరస్పరం విమర్శలు గుప్పించుకోవడం హీట్‌పుట్టి స్తోంది. ఇలాపిఠాపురం పీఠం చాలా హాట్‌గా మారిపోవడం..సీట్లసర్దుబాటువరకుఇదే టెంపరేచర్ కొనసాగే పరిస్థితులు కనిపిస్తుండటంతో రాజకీయం రసవత్తరంగా మారింది.


HEALTH CHECKUP TODAY
HEALTHY LIFE TOMORROW
Thyrocare®
World's largest thyroid testing laboratory
ACCREDITED I NETWORKED I BARCODED
ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేయించండి.
ఆరోగ్యమయ జీవితాన్ని ఆనందించండి..
ఆరోగ్యం
ప్రొఫైల్ క్యాంప్
తేది 11-02-2024 నుండి
తేది 14-02-2024 వరకు
సమయం :
ఉదయం 6-00 గంటల నుండి
గం|| 10-30 ని||ల వరకు
Aarogyam Profile-1
(58 Parameters)
@ ₹ 1999 999/-
Aarogyam Profile-2
( 65 ) Parameters)
@ ₹ 2999 1999/-
• Lipid Profile [10]
• Liver Profile [12]
• Kidney Profile [8]
• Thyroid Profile [3]
• HbA1c
• CBC [24]
• Lipid Profile [10]
• Liver Profile [12]
• Kidney Profile [8]
• Thyroid Profile [3]
• HbA1c
• CBC [24]
• Vitamin B12
• 25-OH Vitamin D
• Cardiac Profile [5]
FREE! DOCTOR CONSULTATION
డా|| T.V. రాజశేఖర్‌రెడ్డి, M.D.
బీపి, షుగర్, థైరాయిడ్, పక్షవాతం
మరియు
గుండె వ్యాధుల వైద్య నిపుణులు
డా|| M. నాగిరెడ్డి, M.S.(Ortho)
ఎముకలు, కీళ్లు మరియు
నరాల వైద్య నిపుణులు
డా|| R.J. స్వాతి, DGO,DNB
ప్రసూతి మరియు
స్త్రీల వైద్య నిపుణురాలు
క్యాంపు నిర్వహించు స్థలము:
శ్రీ మమత హాస్పిటల్
స్వతంత్రచౌక్, లక్ష్మినగర్, గోదావరిఖని.
☎ 08728-244744
పూర్తి వివరాలకు సంప్రదించండి.
M. THIRUPATHI
MLT, D-MPHA
FREE HOME SAMPLE COLLECTION SERVICE
9381667670

# దేశంలో మతతత్వ పార్టీ బీజేపీ కి స్వస్తి

## రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్మాణం పేరుతో అంతులేని అవినీతి

### పార్లమెంట్ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సిద్ధం -టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి చీటి ఉమేష్ రావు




పెద్దపల్లి,ఫిబ్రవరి 20:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) దేశంలో మతతత్వ పార్టీ బీజేపీ పార్టీ కి స్వస్తి చెప్పి కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ని ప్రదాని చేయలానే లక్ష్యంతో దేశ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి చీటి ఉమేష్ రావు అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రం లోని వైట్ హౌజ్ విశ్రాంత భవనంలో కాంగ్రెస్ పట్టణ అద్యక్షుడు భూషనవేన సురేష్ గౌడ్ అద్యక్షతన ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి చీటి ఉమేష్ రావు పాల్గోని మాట్లాడుతూ గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంట్ పరిదిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అఖండ విజయాన్ని అందుకున్నారని,రాబోయె పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంటు స్థానాన్ని సైతం కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.రాష్ట్ర విభజన హమీలు అమలు చేయని బీజేపీ పార్టీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదని అన్నారు. 2014 లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు పరచకుండా ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర బీజేపీ ప్రభుత్వం కుట్ర పన్నిందన్నారు. అందులో భాగంగానే విద్యుత్,రైల్వే, సింగరేణి తోపాటు ఇతర రంగాలను ప్రవేటీకణ చేస్తూ ప్రభుత్వాల వైఫల్యాలపై ప్రజల దృష్టిని మరల్చేందుకు మత విద్వేషాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు.అయోధ్యలో రామమందిరం పేరుతో దేశ ప్రజల్లో భక్తిని రెచ్చగొడుతోందని విమర్శించారు.యువతకు ఉపాధి కల్పిస్తున్న ప్రభుత్వరంగ పరిశ్రమలను సొంత తాబేదార్లకు కట్టబెట్టేందుకు బీజేపీ చేస్తున్న ప్రయత్నాలను తిప్పకొడతామని హెచ్చరించారు. దేశానికి బీజేపీ చేసిం దేమీ లేదన్న ఆయన రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్మాణం పేరుతో అంతులేని అవినీతి జరిగిందని,రాష్ట్ర సంపదను బిఆర్ఎస్ నేతలు దోచుకున్నారని ఆలోపించారు.అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసి తీరుతామని తెలిపారు.రాబోయే ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని జోస్యం చెప్పారు. సమావేశానంతరం రాష్ట్ర అధికార ప్రతినిధి చీటి ఉమేష్ రావు ను పెద్దపల్లి కాంగ్రెస్ నాయకులు శాలువాతో సత్కరించారు.ఈ సమా వేశంలో పట్టణ కాంగ్రెస్ అద్యక్షుడు భూషనవేణ సురేష్ గౌడ్,మున్సిపల్ కౌన్సిలర్లు తూముల సుబాష్,భూతగడ్డ సంపత్,మైనార్టీ నాయకులు ఎండీ అగ్బర్ ఆలీ,సయ్యద్ మస్రత్,బొడ్డుపల్లి శ్రీనివాస్,భాషా, బొంకూరి అవినాష్, తూముల మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో సెకండ్ ఇయర్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం




రాయికల్,ఫిబ్రవరి 20(ప్రజాకలం ప్రతినిధి) మంగ్లావరం రోజు ఇటిక్యాల ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ సెకండియర్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ అనుభవాలను జూనియర్ ఇంటర్ విద్యార్థులతో పంచుకోవడం జరిగింది. జూనియర్ ఇంటర్ విద్యార్థులు వివిధ రకాల గేమ్స్ ను సీనియర్ విద్యార్థులకు నిర్వహించడమైనది.ఈ సమావేశంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ సమావేశంలో ప్రిన్సిపల్ శ్రీధర్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## రేణుక ఎల్లమ్మ తల్లి పట్నాలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్




రాయికల్,ఫిబ్రవరి 20(ప్రజాకలం ప్రతినిధి) రాయికల్ మండల కిష్టంపెట గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పట్నాలు,అన్నదానం కార్యక్రమం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్వరూప గోపి,ఎంపీటీసీ సారిక గంగాధర్,గ్రామ శాక అధ్యక్షులు చిలుక శ్రీనివాస్,జగిత్యాల రూరల్ ఎంపీపీ రాజేంద్ర ప్రసాద్, మాజీ ఏఎంసి డైరెక్టర్ తిరుపతి గౌడ్,మాజీ ఉప సర్పంచ్ సురేష్,గౌడ సంఘం నాయకులు భూమా గౌడ్, కృష్ణ గౌడ్,భూషణం గౌడ్,సత్తయ్య,సురేష్ గౌడ్,శంకర్,నారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎం.ఎస్.పి, ఎమ్మార్పీఎస్ బలోపేతానికి కృషి చేయండి



మెట్ పల్లి, ఫిబ్రవరి 20 (ప్రజాకలం ప్రతినిధి) :మెట్ పల్లి డివిజన్ కేంద్రంలో ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు దయ్యాల హనుమంతు మరియు మాదిగ జర్నలిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్షులు తరి రాజశేఖర్ ఆధ్వర్యంలో మెట్ పల్లి ప్రెస్ క్లబ్ లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా ఎం.ఎస్.పి జిల్లా అధ్యక్షులు ధుమాల గంగారాం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సురుగు శ్రీనివాస్ ఎమ్మెస్పి జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ హాజరై మాట్లాడుతూ, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం గౌ శ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరిగే ఉద్యమ త్యాగాలు వృధా పోవని త్వరలోనే లక్ష్యాన్ని చేరుకోవడం జరుగుతుందని అందుకు యావత్తు జాతిని నిర్మాణాత్మకంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా మండల కమిటీలను ఎన్నుకోవడం లో భాగంగా మెట్పల్లి డివిజన్లోని అన్ని మండల కమిటీలను ఎన్నుకోవడం జరుగుతుంది. కావున ఎమ్మెస్పీ ఎమ్మార్పీఎస్ బలోపేతానికి కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పి జిల్లా అధ్యక్షులు ధుమాల గంగారాం, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సురుగు శ్రీనివాస్, ఎమ్మెస్పి జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు దయ్యాల హనుమంతు, బోనగిరి కిషన్, మాదిగ జర్నలిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్షులు తరి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి కొరత తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

### - మిషన్ భగీరథ నుండి ప్రతి ఇంటికి నీరు అందేలా చూడాలి

### - జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా




జగిత్యాల ఫిబ్రవరి20 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి): వచ్చే వేసవి కాలంలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. మంగళవారం రోజున IDOC సమావేశ మందిరంలో ధర్మపురి నియోజకవర్గానికి సంబంధించిన అధికారులతో త్రాగునీరు, వైద్య ఆరోగం, వ్యవసాయం, తదితర అంశాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో నియోజకవర్గంలోని పట్టణ, గ్రామీణ ప్రజలకు త్రాగునీటి ఎద్దడి సమస్యలు రాకుండా ముందస్తు ప్రణాళికలతో నీటి సరఫరా అందిచే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని సంబంధిత మున్సిపల్, మిషన్ భగీరథ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఏయే ప్రాంతాలలో నీటి సమస్యలు ఉంటుందో ఆయా ప్రాంతాలలో అవసరమైన బోరు బావులు అద్దెపై ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. మిషన్ భాగీరథ పైపులైన్ లీకేజీలను సవరించుకుంటూ ప్రతీ ఇంటికి నీటి సరఫరా జరిగే విధంగా చూడాలని అన్నారు. బల్క్ నీటినీ ఆయా ట్యాంకులకు చేరే విధంగా ఏర్పాట్లు చేయాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. పట్టణం, గ్రామీణ ప్రాంతాలలో బోర్లకు మరమ్మతులు చేయించాలని అవసరమైన పక్షంలో త్రాగునీటిని ఆయా బోర్ల నుండి సరఫరా చేసుకునేందుకు మరమ్మతులు చేపట్టాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో 78 గ్రామాలకు నీటి సరఫరాలో అంతరాయం కలుగుతున్నట్లు స్థానిక ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన సమస్యపై కలెక్టర్ స్పందించి ఆయా ప్రాంతాలలో త్రాగు నీటి సరఫరా జరిగే విధంగా చూడాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మిడ్ మానేరు, ఎస్సారెస్పీల నుండి సరఫరా అయ్యే త్రాగునీటికి ఆయా సోర్స్ లలో నీటి సామర్థ్యాన్ని మెయింటేన్ చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. వచ్చే వేసవి కాలం నాటికి కావలసిన నీటినీ లెక్కిస్తూ సోర్స్ సామర్థ్యాన్ని నిల్వ చేయాలని అన్నారు. అనంతరం వైద్య ఆరోగ్యం పై సమీక్షిస్తూ ధర్మపురి కమ్యూనిటి ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని అన్నారు. 30 పడకలు గల ఆసుపత్రిలో 12 మంది డాక్టర్లు డిప్యూటేషన్ పై పనిచేస్తున్నారని, ఇంకా సివిల్ పనులు నిర్వహిస్తున్నట్లు, అవసరమియున్ ఎక్విప్ మెంట్ కోసం కమీషనర్ కార్యాలయంకు లేఖలు రాయడం జరిగిందని జిల్లా ప్రధాన ఆసుపత్రి వైద్యురాలు సుదీక్షణ వివరించగా, ఎక్విప్ మెంట్ సంబంధించిన లేఖలు తమకు అందజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. 50 పడకలు గల మాతా శిశు ఆసుపత్రి భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, బిల్లులు చెల్లింపులు కావడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఖాళీగా ఉన్న మెడికల్ ఆఫీసర్ల పోస్టులను భర్తీ కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కొత్తగా మంజూరైన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి అవసరమైన భూమి కేటాయించడం జరుగుతుందని తెలిపారు. సబ్ సెంటర్ల భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. లోక్ సభ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేలోగా నిర్మాణ పనులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆసుపత్రులకు కావలసిన ఎక్విప్ మెంట్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లు, పల్లె దవాఖాన, బస్తీ దవాఖానకు కావాల్సిన పరికరాలు, ప్రహరి గోడ నిర్మాణ పనులకు అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని, ఇప్పటికే మంజూరైన పనులను ఎన్నికల నోటిఫికేషన్ కు ముందే ప్రారంభించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దివాకర, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, ఎం.పి.డి.ఓ.లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దాడి చేసిన వ్యక్తిపై హత్యాయత్నం కేసు నమోదు

మెట్ పల్లి, ఫిబ్రవరి 20 (ప్రజాకలం ప్రతినిధి) :బీ మండలంలోని చింతలపేట గ్రామానికి చెందిన బద్దం శ్రీనివాస్ రెడ్డి రెడ్డిపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్టు ఎస్సై చిరంజీవి తెలిపారు ఆయన తెలిపిన వివరాల ప్రకారం చింతలపేట గ్రామానికి చెందిన ఆడెపు మహేష్ కు బద్దం శ్రీనివాస్ రెడ్డికి భూముల విషయంలో వివాదం ఉన్నది దానికి సంబంధించి కోర్టులో కేసు నడుస్తున్నది అయితే బద్దం శ్రీనివాస్ రెడ్డి పాత కక్షలు ని మనసులో పెట్టుకొని ఆడెపు మహేష్ పై పెట్రోల్ చల్లి హత్యాయత్నానికి పాల్పడిన కారణంగా అతనిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై చిరంజీవి తెలిపారు

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి...




వైరా ఫిబ్రవరి 20 (ప్రజాకలం న్యూస్) మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా సమాజంలోని ప్రతి ఒక్కరు వారికి సహకరించాలని అందులో భాగంగానే లయన్స్ క్లబ్ వైరా ఆధ్వర్యంలో మహిళలు జీవనోపాధి పొందే విధంగా గత కొన్ని సంవత్సరాలుగా కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్నామని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అన్నారు. స్థానిక మిట్టపల్లి నాగేశ్వరరావు ఇంటి వద్ద వారి కుమారుడు మణికంఠ మీనాక్షిల పెళ్లి రోజును పురస్కరించుకొని వైరాకు చెందిన నిరుపేద మహిళ రాచకొండ మౌనికకు కుట్టు మిషన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, కట్ల సురేష్, శీలం పిచ్చిరెడ్డి, తాడికొండ రాము, మిట్టపల్లి నాగేశ్వరరావు, అరుణ, విజయ్, సౌమ్య, గజ్జల నలిని తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధికి పాటుపడదాం

### - కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



మెట్ పల్లి, ఫిబ్రవరి 20 (ప్రజాకలం ప్రతినిధి) :మెట్ పల్లి: అభివృద్ధికి పాటుపడదాం అని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు మంగళవారం రోజు మెట్ పల్లి పురపాలక సంఘం కార్యాలయంలో 2024.2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అంచనా బడ్జెట్ ప్రత్యేక సమావేశం జగిత్యాల జిల్లా కలెక్టర్ మరియు అడిషనల్ కలెక్టర్ ఆదేశాల మేరకు అంచనా బడ్జెట్ సమావేశం చైర్ పర్సన్ శ్రీమతి రాణవేణి సుజాత సత్యనారాయణ అధ్యక్షతన గౌరవ కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల సంజయ్, చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు , గౌరవ కౌన్సిలర్ కోఆప్షన్ మరియు కమిషనర్ ఆధ్వర్యంలో బడ్జెట్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అంచనా బడ్జెట్ ప్రారంభ నిలువ 13.29 లక్షలు 24 25 అంచనా ఆదాయం గ్రా0ట్స్ కలుపుకొని 1876. 25 మొత్తం అంచనా వ్యాయం ఆదాయము 1889.54 లక్షల బడ్జెట్ దీనిని ఏకగ్రీవంగా కౌన్సిల్ ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు






## ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

### - అదనపు కలెక్టర్ బి. ఎస్ లత



జగిత్యాల ఫిబ్రవరి 20 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి): ఈ నెల 28 నుండి మార్చి 14 వరకు జరుగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు పకడ్బందీగా, ఎలాంటి సమస్యలకు తావివ్వకుండా నిర్వహించాలని అదనపు కలెక్టర్ బి.ఎస్.లత అన్నారు. మంగళవారం రోజున IDOCసమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరాల వార్షిక పరీక్షల నిర్వహణ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పరీక్షలు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలకు 14,542 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నరని, ఇందులో 12400 మంది జనరల్, 2142 వొకేషనల్ విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. మొదటి సంవత్సరంలో 5717, రెండవ సంవత్సరంలో 6683 మంది,వొకేషనల్ కోర్సులో మొదటి సంవత్సరంలో 949, రెండవ సంవత్సరంలో 1193 మంది పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని, ప్రతీ కేంద్రంలో మెడికల్ క్యాంపు ఏర్పాటుచేయాలని, 144 సెక్షన్ విధించాలని, పరీక్ష సమయంలో జీరాక్స్ కేంద్రాలను మూసివేయాలని తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో పోలీసు బందో బస్తు ఏర్పాటుచేయా లనీ, పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి అగ్నిమాపక ప్రమాదాలు జరుగకుండా ముందస్తు ఏర్పాట్లు పరిశీలించాలని అగ్ని మాపక శాఖ అధికారులను ఆదేశించారు. ఇన్విజిలేటర్ ల కోసం అవసరమైన ఉపాధ్యాయులను డిప్యూట్ చేయాలని విద్య శాఖ అధికారులను ఆదేశించారు. వచ్చే వారంలోగా విద్యార్థులను పరీక్షలకు సంసిద్ధులుగా చేయాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు సమయానికి ముందే ఆర్టీసి బస్సులను రీ షెడ్యూల్ చేయాలని ఆర్టీసి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశం లో జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి నారాయణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ సభ్యుల కుటుంబాలకు 'బీమా' భరోసా

### ఇన్సూరెన్స్ చెక్కుల పంపిణీ చేసిన మండల పార్టీ వున్నం బ్రహ్మయ్య



పాలేరు ఫిబ్రవరి 20(ప్రజా కలం న్యూస్) నేలకొండపల్లి రాష్ట్రంలో బిఆర్ఎస్ సభ్యుల కుటుంబాలకు పార్టీ భరోసాగా నిలిచే కార్యక్రమాన్ని పార్టీ అధినేత మాజీ సీఎం కేసీఆర్ ఏర్పాటు చేశారని పార్టీ మండల అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య అన్నారు. మండలంలోని హరి వీరస్వామి గౌడ్, అజయ్ తండా గ్రామానికి చెందిన బానోతు బాలాజీ , అప్పలనర్సాపురం గ్రామానికి చెందిన కర్లపూడి నాగరాజు రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. వీళ్ళంతా బిఆర్ఎస్ సభ్యత్వం కలిగి ఉండడంతో పార్టీ సమూహ ప్రమాద బీమా నుంచి మంజూరైన రూ.2 లక్షల చెక్కును. వున్నం బ్రహ్మయ్య గారు నేడు నేలకొండపల్లి పార్టీ క్యాంపు కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ సభ్యత్వం తీసుకున్న ప్రతి సభ్యుడి కుటుంబానికి 'నేనున్నా'నంటూ మన బి ఆర్ఎస్ అధినేత కేసీఆర్ భరోసాగా నిలిచి వారి కుటుంబాలకు ఆర్థికసాయం అందించేందుకు శ్రీకారం చుట్టారన్నారు. దీనివల్ల ఆ కుటుంబాలకు ఎంతో కొంత పార్టీ ద్వారా ఆర్థికసాయం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



## నూతన ఎమ్మార్వో కమిషనర్ లకు శాలువాలతో సత్కారించి శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు

శామీర్ పేట్, ఫిబ్రవరి 20 (ప్రజా కలం ప్రతినిధి) : ఇటీవల బదిలీ అయి వచ్చి బాధ్యతలు స్వీకరించిన తూంకుంట మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ ని, శామీర్ పేట్ మండల తహశీల్దార్ యాదగిరి రెడ్డి ని వారి కార్యాలయంలో మర్యదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు. ఈ కార్యక్రమంలో



కమిషనర్, తహశీల్దార్ లను కలిసిన తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి, అల్వాల్ సొసైటీ మాజీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపి లక్ష్మి నారాయణ, మాజీ సర్పంచ్ రాంచందర్, మాజీ ఉప సర్పంచ్లు రాజు, శంకర్ గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మురలి గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్, కార్యదర్శి మురళి గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ అనుబంధ సంఘాల అధ్యక్షులు లక్ష్మినారాయణ, ధర్మారెడ్డి, జాఫర్, జగదీశ్ గౌడ్, సాయి మనీష్, ప్రచార కమిటీ చైర్మన్ రాంచందర్ యాదవ్, అధికార ప్రతినిధి మల్లేష్ యాదవ్, బీసీ సెల్ ఉపాధ్యక్షులు రవీందర్ గౌడ్, గురుప్రసాద్, ప్రధాన కార్యదర్శి దర్శన్ గౌడ్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రమేష్, వార్డుల అధ్యక్షులు బాబు, బిక్షపతి, రామస్వామి, హరికృష్ణ, సత్యనారాయణ, బల్వంత్ రెడ్డి, వార్డుల ప్రధాన కార్యదర్శులు ప్రదీప్, మల్లేష్ గౌడ్, దయానంద్, నాయకులు బాబు, శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు హేమంత్ సాగర్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, నవీన్, తదితరులు ఉన్నారు.

## దాసరి ముత్యాలు జ్ఞాపకార్థం మీద ముత్యాలు తనయుడు పుస్తకాల పంపిణి


శామీర్ పేట్, ఫిబ్రవరి 20 (ప్రజా కలం ప్రతినిధి) : మండలం లోని తుర్కపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు దాసరి ముత్యాలు జ్ఞాపకార్థం గా ముత్యాలు తనయుడు దాసరి



రవి ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్స్, పుస్తకాలు ఉచితంగా ఇవ్వడం జరిగింది. పలువురు మాట్లాడుతూ.... ఆయన తుర్కపల్లి గ్రామ మొట్ట మొదటి ఎంపీటీసీగా చేశాడు. జీవించిన చివరి క్షణం వరకు ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేసిన క్రీస్తు శేషులు దాసరి ముత్యాలు ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు, దాసరి అనిల్, రవీందర్ రెడ్డి, సురేష్ , ఆర్. యాదగిరి, ఆచయ్య, సాయి బాబు, ఆర్. మైహేష్, ఆర్. నరేందర్, దాసరి సంజీవ, దాసరి వీరేష్, బాలరాజ్, రాజేష్ గౌడ్, దాస్, యూత్ అధ్యక్షులు శ్రీధర్ ముదిరాజ్, షేక్ ఇబ్రహీం, శేఖర్ తదితరులు పాలుగోన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్నదానం

### -అమ్మవారి ముక్కులు తీర్చుకున్న భక్తులు



శామీర్ పేట, ఫిబ్రవరి 20 (ప్రజా కలం ప్రతినిధి ) : శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్నదానం జరిగింది. మంగళవారం మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేడ్చల్ మండలం మునీరాబాద్ గ్రామానికి చెందిన, తూముకుంట విద్యుత్ లైన్మెన్ కైరం కొండ నాగేంద్రబాబు శివరంజని దంపతులు, వారి కుటుంబ సభ్యులు లక్ష్మీకాంత్, చందనాక్షరి లు అన్నదానం చేపట్టారు. ఉమ్మడి శామీర్ పేట మండలం కు చెందిన భక్తులు, రాజీవ్ రహదారిపై వెళ్లే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.



## తెలంగాణ ఉద్యమాన్ని రగిలించిన సర్దార్ సిరిపురం యాదయ్యకు ఘన నివాళ్లు

### -ఓయూ ఎన్ సీ సీ గేటుకు సిరిపురం యాదయ్య పేరును నామకరణం చేయాలే

### -ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి



ఘట్కేసర్, ఫిబ్రవరి 20 (ప్రజా కలం ప్రతినిధి) : మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపల్ ఎన్ ఎఫ్ సీ నగర్ పిట్టల ఆర్గానిక్ పరిధిలో తెలంగాణ ఉద్యమకారులు, సీనియర్ జర్నలిస్ట్ పిట్టల శ్రీశైలం ఆధ్వర్యంలో తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన ప్రాణాలను అర్పించిన సిరిపురం యాదయ్య 14వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రచయిత అందేశ్రీ మేడ్చల్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర కార్యవర్గ, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆత్మత్యాగం చేసిన ప్రదేశంలోనే సిరిపురం యాదయ్య విగ్రహాన్ని నెలకొల్పాలని అలాగే ఓయూ ఎన్ సీ సీ గేటుకు సిరిపురం యాదయ్య పేరును నామకరణం చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని కొత్త ప్రభుత్వం దృష్టి పెట్టాలని యాదయ్య చేసిన త్యాగం తెలంగాణ ఉద్యమ చరిత్రలో నిలిచిపోయిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పద్మారావు, సొసైటీ బ్యాంక్ డైరెక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు జంపాల రమేష్, మాజీ సర్పంచ్ గాంధర్ లక్ష్మీనారాయణ, నాయకులు శంకర్ రెడ్డి, వెంకట్ నారాయణ, దయాకర్ రెడ్డి, మల్లయ్య, జంగారెడ్డి, సామాజిక కార్యకర్తలు జీవన్ రెడ్డి, చిలకా గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి



ఊర్కొండ, కల్వకుర్తి, ఫిబ్రవరి 20, (ప్రజా కలం)

ఊర్కొండ మండల పరిధిలోని నర్సంపల్లి గ్రామానికి చెందిన పులిమాటి దేవమ్మ(70) అనారోగ్యంతో మరణించింది. నర్సంపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న జన నేత, పేదల పెన్నిధి,మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి యువసేన పేరిట 5000/- తక్షణ ఆర్థిక సహాయం అందించారు. అదే విధంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు వీరెడ్డి వెంకట్ రెడ్డి గారు 2000/- మరియు జకినాలపల్లి అనిల్ రెడ్డి 5000/-మొత్తం 12000/- నగదును కాంగ్రెస్ నాయకులు, డిఎన్ఆర్ యువసేన సభ్యులు మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు వీరెడ్డి వెంకట్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు గోపాల్, శేఖర్ రెడ్డి,రఘుమా రెడ్డి, డిఎన్ఆర్ యువసేన సభ్యులు రమేష్ గౌడ్, శ్రీశైలం, ప్రభాకర్, రాఘవేందర్, నిరంజన్,అనిల్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నర్సంపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... గత 5 సంవత్సరాలుగా ఊరుకొండ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు వివిధ సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ఆర్థిక సహాయాలు అందిస్తూ,పేద ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్నారని,గరీబోళ్ల పాలిట దైవమయ్యారని ఈ సందర్భంగా నిఖిల్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సిరిపురం యాదయ్య విగ్రహానికి నివాళులు అర్పించిన మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, ఫిబ్రవరి 20, (ప్రజా కలం)

తెలంగాణ అమరవీరుడు సిరిపురం యాదయ్య వర్ధంతి సందర్భంగా మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి సిరిపురం యాదయ్య విగ్రహానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం తుక్కుగూడ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## సోలార్ పరికరాల తయారీకి హబ్ గా తుక్కుగూడ

### రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

### రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్న : రెన్యూసిస్ ఇండియా




**మహేశ్వరం ఫిబ్రవరి 20, (ప్రజా కలం)**

సోలార్ పరికరాల తయారీకి హబ్ గా తుక్కుగూడ నిలుస్తుందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణలో భారీ స్థాయిలో పెట్టుబడి పెట్టేందుకు రెన్యూసిస్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ ముందుకొచ్చింది. రూ.6 వేల కోట్లతో సోలార్ పీవీ మాడ్యూల్, పీవీ సెల్స్ తయారీ యూనిట్లు నెలకొల్పనున్నది.

ఈ మేరకు ఆ సంస్థ రాష్ట్ర ప్రభుత్వంతో సోమవారం ఒప్పందం చేసుకుందని రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలోని ఫ్యాబ్ సిటీలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో ఆ శాఖ కార్యదర్శి జయేశ్ రంజన్ ఒప్పందాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ పరిశ్రమ ఏర్పాటుతో హైదరాబాద్ సోలార్ పరికరాల తయారీకి హబ్ మారుతుందని తెలిపారు. కర్ణాటక, మహారాష్ట్రలో తయారీ యూనిట్లు ఉన్నా హైదరాబాద్ లో అతి పెద్ద యూనిట్ నెలకొ ల్పాలని ఆ సంస్థ డెసిషన్ తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. పెద్ద ఎత్తున కంపెనీలు తీసుకురావడానికి కృషి చేస్తామని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ అడ్మిన్ ఆఫీసర్ శ్రీనాథ్ నాయుడు,జయేష్ రంజన్, ఐఏఎస్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డాక్టర్ విష్ణు వర్ధన్ రెడ్డి, చీఫ్ అడ్మిన్ ఆఫీసర్ వి మధుసూధన్, ఎం వి వెంకట శేఖర్ తదితరులు పాల్గొన్నారు.






## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి

### -సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ రెడ్డి

### పదవ తరగతి టాలెంట్ టెస్ట్ పేపర్ ను విడుదల చేసిన ఎస్. ఐ. శ్రీకాంత్ రెడ్డి.

అడ్డగూడూర్ /ఫిబ్రవరి 20(ప్రజా కలం ప్రతినిధి)

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్. ఎఫ్.ఐ. మోత్కూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పదవ తరగతి టాలెంట్ టెస్ట్ కి ముఖ్య అతిధిగా వచ్చిన మోత్కూర్ సబ్ ఇన్స్పెటర్ ఆఫ్ పోలీస్ శ్రీకాంత్ రెడ్డి. ఈ సందర్భంగా ఎస్.ఐ. శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రానున్న వార్షిక పరీక్షల్లో విద్యార్థులు మంచిగా పరీక్షలు రాసి విద్యార్థుల్లో ఉన్న భయాన్ని విడనాడి పరీక్షలు మంచిగా రాసి భవిష్యత్తు లో మంచి లక్ష్యాన్ని చేరుకోవాలని అన్నారు ఆదే విధంగా ఎస్. ఎఫ్. ఐ. జిల్లా అధ్యక్షులు బుర్రు. అనిల్ కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అనేక మండలాల్లో టాలెంట్ టెస్ట్ లు నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తుకు నిరంతరం ఎస్. ఎఫ్.ఐ. పోరాటం చేస్తుందని అన్నారు. అదే విధంగా రానున్న వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్. ఎఫ్.ఐ. మండల అధ్యక్షులు ఇంజ ప్రశాంత్,సెయింట్ ఆన్స్ ప్రిన్సిపాల్ మరియన్న,సెక్రెట్ హార్ట్ స్కూల్ భాస్కర్,లిటల్ ఫ్లవర్ ప్రతాఫ్ తదితరులు పాల్గొన్నారు.

### అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై

## చర్యలు తీసుకోండి

### పిల్లి నర్సింగ్ రావు సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు

**మల్కాజిగిరి, ఫిబ్రవరి 20 (ప్రజాకలం ప్రతినిధి):**

తమ సొసైటీకి చెందిన స్థలంలో రాత్రికి రాత్రి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారి పై చర్యలు తీసుకోవాలని పిల్లి నర్సింగ్ రావు నగర్ కాలనీ సొసైటీ అధ్యక్ష,కార్యదర్శులు వెంకట్ రెడ్డి, శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆనంద్



బాగ్ లో మంగళవారం సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు వెంకట్ రెడ్డి,శ్రీనివాస్,ఉపాధ్యక్షులు లక్ష్మణ్,మంగ,గణేష్ లు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మౌలాలి డివిజన్ పరిధిలోని యూసఫ్ బేగం కు చెందిన తాము 3 ఎకరాల 28 గుంటలు స్థలాన్ని 2010 మార్చిలో రిజిస్ట్రేషన్ చేయించుకుని,సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పేదలకు ఆ స్థలాన్ని 42 గజాల వంతున 316 మందికి సొసైటీ తరఫున నోట్ రి చేసి ఇవ్వటం జరిగిందన్నారు. కాగా ఆ స్థలం పై కోర్టు జడ్జిమెంట్ ఉన్న తప్పుడు డాక్యుమెంట్లు, తప్పుడు పత్రాలు సృష్టించి ఆక్రమణలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఇప్పటికే పలు కేసులు నమోదు అయ్యాయని,అన్ని కేసులలోను తమకు అనుకూలంగా తీర్పు ఉన్న ట్లు,జడ్జిమెంట్ ఉన్నప్పటికీ కొందరు ఆ స్థలాలలో నిర్మాణాలు చేపడుతున్నారని, ఇలాంటి వారిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని అధికారులను, నాయకులను కొరారు.

## మల్కాజిగిరి సర్కిల్లో శానిటేషన్ సమస్యను తీర్చండి

### గౌతమ్ నగర్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్

**మల్కాజిగిరి,ఫిబ్రవరి 20(ప్రజా కలం ప్రతినిధి):**

మల్కాజిగిరి సర్కిల్ లో శానిటేషన్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని



సిబ్బందిని పెంచి శానిటేషన్ వ్యవస్థను మెరుగుపరచాలని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ మంగళవారం జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశంలో పాల్గొని ప్రశ్నించారు. గౌతమ్ నగర్ డివిజన్ తో పాటు సర్కిల్ లో ఉన్న ఆరు డివిజన్ లలో శానిటేషన్ సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. సిబ్బందిని పెంచి శానిటేషన్ సమస్యను మెరుగుపరచాలని మేయర్ ను కౌన్సిల్ సమావేశంలో కోరారు.

### ఎమ్మెల్యే గాంధీ వ్యాఖ్యలను

# తీవ్రంగా ఖండిస్తున్నాం

### శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (ప్రజాకలం ప్రతినిధి):

సోమవారం నాడు నిర్వహించిన జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశం లో శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ కాంగ్రెస్ వాళ్ళు కొత్త బిచ్చగాళ్లు అంటు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని



అన్నారు. గత 10 సంవత్సరాల నుండి మీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి చేపట్టకనే, నేడు ప్రజలు కాంగ్రెస్ ప్రజాపాలన వైపు ముగ్గుచూపరని, శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అనేక కాలనీ అసోసియేషన్ సభ్యులు, తమగోడును కాంగ్రెస్ నాయకుల పై నమ్మకంతో విన్నవించుకుంటున్నారని అన్నారు. ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఏకాంత్ గౌడ్, చిరుమర్తి రాజు, అల్వల భాస్కర్ మాట్లాడుతు అభివృద్ధి అంటే స్కైవే లు, అండర్ పాస్ బ్రిడ్జిలు కాదని గత పది సంవత్సరాలలో బస్తిలలో, కాలనిలలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయన్నారు. నియోజకవర్గం లో ప్రజలు బిఆర్ఎస్ కు వ్యతిరేకంగా సుమారు 1,90,000 వేల ఓట్లు వేసి వారి కోపాన్ని చూపించారాని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నిత్యం ప్రజాల్లోనే ఉండే ప్రజా సేవకులం అని, ప్రజలు మాపై నమ్మకం చూపుతున్నారనే స్థానిక ఎమ్మెల్యే అసహనానికి గురవుతున్నారని అన్నారు.


# గజ్వేల్ లో శ్రీ రేణుకా ఎల్లమ్మ జాతర మహోత్సవం

### - ఘనంగా వార్షికోత్సవ సంబరాలు
### - విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తజనం



గజ్వేల్: 21 ఫిబ్రవరి
( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తుండగా, మంగళవారం అమ్మవారికి బోనాల సమర్పణ, శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని మహాముని కళ్యాణ మహోత్సవం, బోనాలు, ఓడి బియ్యం సమర్పణ తదితర కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎల్లమ్మ తల్లి ఆలయ సముదాయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, అమ్మవారి నామ స్మరణతో మార్మోగింది. అలాగే పోతరాజుల విన్యాసం, శివసత్తుల జోష్యం విశేషంగా ఆకట్టుకోగా, పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు గౌడ సంఘం ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలతో పాటు మహా అన్న ప్రసాదం అందజేశారు గజ్వేల్ గౌడ సంఘం అధ్యక్షులు రాజా గౌడ్ మాట్లాడుతూ గ్రామ దేవతలను పూజిస్తే అంతా మంచే జరుగుతుందని, రేణుకా ఎల్లమ్మ తల్లి ఆశీర్వాదంతో అందరూ బాగుండాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా లోక కళ్యాణార్థమై ప్రతి ఏటా జాతర మహోత్సవాలు, వార్షికోత్సవ సంబ రాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమాల్లో నేతలు రమేష్ గౌడ్, రాజు గౌడ్, అశోక్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, వెంకట్ గౌడ్, బలరాం గౌడ్, లింగం గౌడ్, గణేష్ గౌడ్, గౌడ సంఘం నాయకులు గౌడ కులస్తులు, తదితరులు పాల్గొన్నారు.





## ఏసిపి నీ కలిసిన మున్సిపల్ చైర్మన్ ఎన్ సి.రాజమౌళి

గజ్వేల్:20 ఫిబ్రవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ డివిజన్ నూతన ఏసీపి గా పదవి బాధ్యతలు స్వీకరించిన ఏ.బాలాజీ మంగళవారం ప్రజ్ఞాపూర్ లోని ఏసీపి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపిన గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్ సి.రాజమౌళి గుప్త. వారి వెంట కౌన్సిలర్స్ ఉప్పల మెట్టయ్య, పంబల అర్చన శివకుమార్, ఏం ఏ.రహీం, తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, శీర్ల శ్యామల. మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కులగణన చారిత్రాత్మక నిర్ణయం

### - బీసీ సంఘం మహిళా విభాగం మండల అధ్యక్షురాలు చెర్క సత్తమ్మ.

సంస్థాన్ నారాయణపురం. ఫిబ్రవరి 20. (ప్రజా కలం):



బీసీ కులగణన కోసం బీసీలు ఎన్నో సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నారని ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కల సహకారం అయ్యేందుకు రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగణను చేపడతామని అసెంబ్లీలో తీర్మానం చేయడం చారిత్రాత్మక నిర్ణయమని బీసీ సంఘం మహిళా విభాగం మండల అధ్యక్షురాలు చెర్క సత్తమ్మ హర్షం వ్యక్తం చేశారు. బీసీ కులగణన చేయాలని గల్లీ నుంచి ఢిల్లీ వరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నాయకత్వంలో ఎన్నో ఉద్యమాలు చేశామని, మా సంఘ ఉద్యమాల ఫలితమే, ప్రభుత్వం ఇట్టి నిర్ణయాన్ని అసెంబ్లీలో తీర్మానించినందుకు హర్షం వ్యక్తం చేశారు. బీసీల కులగణన ద్వారా జనాభా దామాషా ప్రకారం రాజ్యాధికారంలో బీసీల వాటా పెరుగుతుందని సంతోషం వ్యక్తం చేశారు.

# మన సాంస్కృతిక సంపదను నిరంతరం కాపాడుకోవాలి

### - రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క





హనుమకొండ ఫిబ్రవరి 20 ప్రజా కలం ప్రతినిధి

మన ప్రాచీన సాంస్కృతిక సంపాదన నిరంతరం కాపాడుకోవాలని, మన కట్టు బొట్టు సంప్రదాయాలు మరవద్దని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మేడారంలో ట్రైబల్ మ్యూజియం ఆదివాసీ కళా క్షేత్రం వద్ద జాతీయ సాంస్కృతిక పరిశోధన ట్రైనింగ్ సంస్థ వారు నిర్వహించిన జాతీయ గిరిజన నృత్య ప్రదర్శన లను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దాసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి తెలంగాణ కుంభమేళా మేడారం మహా జాతర జరుగుతుందని, సుమక్క సారలమ్మ జాతర సందర్భంగా కోట్ల మంది భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారని, రేపు ముందు సారలమ్మ గద్దె పైకి వస్తుందని మంత్రి తెలిపారు. ఆసియా ఖండం లోనే అతి పెద్ద జాతరగా పేరు పొందిన మేడారం జాతర మహా మరీ కొద్ది గంటలోనే , వనం నుండి జనం లోకి వస్తున్న సమ్మక్క - సారలమ్మ లను కొలిచిన వారికి కొంగు బంగారమే అంటూ కొనియాడారు.

జీవితంలో మనం ఏ స్థాయికి ఎదిగినప్పటికీ తర తరాతరాల నుండి వస్తున్న మన కట్టు బొట్టు , సంస్కృతి, సంసంప్రదాయలను మరవొద్దని , దేశంలో ఉన్న విభిన్న సాంస్కృతి సంప్రదాయాలను మనం కాపాడుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర పండుగ గా జరుపుకునే ఈ జాతర ఘనంగా నిర్వహిస్తున్నామని , జతర కి వచ్చే ప్రతి భక్తుడుని వి ఐ పి గా పరిగణిస్తూ వారికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించామని పేర్కొన్నారు. ఈ రోజు నుండి జాతర జరిగే ప్రతి రోజూ సాయంత్రం జరిగే ఈ నృత్య ప్రదర్శనల్లో గిరిజనులు తమ తమ నృత్య ప్రదర్శనలతో అలరిస్తారని, గౌండ్ గుస్సాడి, చచ్చోయి , కొమ్ము కోయా, రెలా, నాయక్ పొడు లక్ష్మి దేవరా, ఆంధ్ర వాగే, దండర్ అదివాసి నృత్యాలతో అలరించన్నున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎటురునాగరం ఐ .టి.డి. ఏ పి.ఓ అంకిత్ కుమార్ , గిరిజన సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు సర్వేశర్ రెడ్డి , ఉప సంచాలకులు దిలీప్ కుమార్ , సంగ్రహాలయ అధికారి డా. సత్య నారాయణ , ఉప సంచాలకులు ఇందిరా, శైలజ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యుడిగా అనిల్ కుమార్ యాదవ్ ఎన్నిక.శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (ప్రజాకలం ప్రతినిధి):

రాజ్యసభ సభ్యుడిగా అనిల్ కుమార్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వం విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం రోజు అసెంబ్లీ లో జరిగిన ఎన్నికల్లో రాజ్యసభ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి సర్టిఫికెట్ అందజేశారు. రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ సర్టిఫికెట్ అందుకున్న



సమయంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వారితో ఉన్నారు. అనంతరం మీడియా సమావేశంలో పాల్గొని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గారు మాట్లాడారు. గౌరవ రేవంత్ రెడ్డి నాయకత్వంలో అసెంబ్లీ ఎన్నికల్లో గొల్ల కురుమలు 99శాతం ఓటు వేసి గెలిపించారన్నారు. రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా గొల్ల కురుమలు ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీగారికి, జాతీయ అధ్యక్షుడు ఖర్గేకి, భావి ప్రధాని రాహుల్ గాంధీగారికి, గౌరవ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, గొల్ల కురుమలు తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, గొల్ల కురుమలు కాంగ్రెస్ పార్టీ కి రుణపడి ఉంటారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తోనే గొల్ల కురుమలు అభివృద్ధి జరుగుతుందని గొల్ల కురుమలకు పెద్ద పీట వేసినందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ముత్తూట్ ఫైనాన్స్ లోన్ మేళా సద్వినియోగం చేసుకోవాలి

### - బ్రాంచ్ మేనేజర్ జితేందర్

గజ్వేల్ :21 ఫిబ్రవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

ముత్తూట్ ఫైనాన్స్ సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ముత్తూట్ ఫైనాన్స్ మేనేజర్ జితేందర్ అన్నారు. మంగళ వారం గజ్వేల్ లో




ముత్తూట్ ఫైనాన్స్ మేనేజర్ జితేందర్ మాట్లాడుతూ గజ్వేల్ పరిసర ప్రాంత ప్రజలు ముత్తూట్ ఫైనాన్స్ సేవలు వినియోగించుకోవాలని, బంగారం బంగారు



ఆభరణాల మీద అతి తక్కువ వడ్డీకి రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని అలాగే ఈ నెల 22 నా గురువారం నాడు లోన్ మేళా నిర్వహించడం జరుగుతుందని బంగారు ఆభరణాలపై రుణాలు పొందాలి అనుకునే వారికి చక్కటి అవకాశం కల్పిస్తుంది అని ముత్తూట్ ఫైనాన్స్ వినియోగదారులు 40, 000 రూపాయల లోన్ పొందిన వారికి సుమారు 1500 విలువ గల చీర బహుమతి ఇవ్వడం జరుగుతుందని ఈ అవకాశాన్ని గజ్వేల్ మరియు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ముత్తూట్ ఫైనాన్స్ లో కొత్త కొత్త స్కీమ్స్ అందుబాటులో ఉన్నాయని మరింత సమాచారం కొరకు ఫోన్ నంబర్ 9849720997 లో సంప్రదించాలని కోరారు వినియోగ దారులకు అందుబాటులో ముత్తూట్ ఫైనాన్స్ గజ్వేల్ బ్రాంచ్ పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముత్తూట్ ఫైనాన్స్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జేఈఈ మెయిన్స్ కు అర్హత సాధించిన మోడల్ స్కూల్ విద్యార్థిని

వలిగొండ ఫిబ్రవరి 20 ప్రజాకలం: మోడల్ స్కూల్ & కళాశాలలో ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని పల్సం భవ్యశ్రీ మంగళవారం ప్రకటించిన 2024 సంవత్సరం జేఈఈ మెయిన్స్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మెయిన్స్ కు అర్హత సాధించింది.



అర్హత సాధించిన భవ్యశ్రీని అధ్యాపక బృందం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జి.రాము మాట్లాడుతూ గత సంవత్సరం కూడా తమ కళాశాల విద్యార్థులు ఎంసెట్,ఎంబిబిఎస్ ర్యాంకులు సాధించి మంచి పేరు ప్రతిష్టలు తీసుకు వస్తున్నందుకు చాలా గర్వంగా ఉందని అన్నారు. జేఈఈ మెయిన్స్ తో పాటు నీట్,ఎంబీబీఎస్, ఎంసెట్ తదితర పోటీ పరీక్షలతో పాటు ఏఎన్ఎంఎస్ లో కూడా పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని పేర్కొన్నారు. అధ్యాపక బృందం కూడా రోజువారి క్లాసులతో పాటు కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కు ప్రిపేర్ అయ్యే విధంగా విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా భవ్యశ్రీ మాట్లాడుతూ జేఈఈ మెయిన్స్ అర్హత సాధించడం చాలా సంతోషంగా ఉందని కృషి చేసిన అధ్యాపక బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, అనసూయ, ప్రవీణ్, పూర్ణిమ, సుస్మిత, కనకదుర్గ, పృథ్వీరాజ్, రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను పరిశీలించిన ఘట్కేసర్ చైర్మెన్ ముల్లి పావని జంగయ్య యాదవ్


ఘట్కేసర్, ఫిబ్రవరి 20 (ప్రజా కలం ప్రతినిధి) : మేడ్చల్ జిల్లా ఘట్ కేసర్ మున్సిపాలిటీ పరిధి 2వ వార్డు లో 9 లక్షల రూపాయలతో నిధులతో నూతనంగా వేస్తున్న సీసీ రోడ్డు పనులు పరిశీలిస్తున్న ఘట్కేసర్ మున్సిపల్ చైర్మెన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ స్థానిక వార్డు కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి మహిపాల్ గౌడ్. ఈ సందర్భంగా చైర్మెన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ... 2వ వార్డు సాధారణ మున్సిపల్ నిధులు 9 లక్షల రూపాయలతో నూతనంగా వేస్తున్న సీసీ రోడ్డు పనులు పరిషిలించడము జరిగింది. అదేవిధంగా సంబంధిత కాంట్రాక్టర్ కు నాణ్యతలో ఎలాంటి మార్పులు లేకుండా నాణ్యత గల సిమెంట్ వేసి రోడ్డు పనులు పూర్తి అయిన వెంటనే వాటర్ క్యూరింగ్ చేయాలని అప్పుడే రోడ్డు దృఢంగా



ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యురాలు విమల రెడ్డి, 2వ వార్డు అధ్యక్షుడు యాదగిరి రావు, స్థానిక ప్రజలు వందిరి శేషికల, నల్ల శివ, ఆంజనేయులు గౌడ్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అధికారులతో ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి ప్రత్యేక సమీక్ష

ఘట్కేసర్, ఫిబ్రవరి 20 ( ప్రజా కలం ప్రతినిధి ): మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండలం చౌదరిగుడ గ్రామ పంచాయతీ లో రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, ప్రత్యేక అధికారి సాంబశివరావు (డిఆర్డిఏ), అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో అనుమతులు లేని అక్రమ కట్టడాలు, నాలాల కబ్జాలు గురించి ప్రత్యేక దృష్టి పెట్టాలని, గ్రామ పరిధిలో చేపట్టిన పనులు, చేపట్టాల్సిన పనుల గురించి వాటి పురోగతి గురించి సమీక్షించారు. ముఖ్యంగా గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న 62 కాలనీలలో మిషన్ భగీరథ నీరు అందరికీ అందే విధంగా పైప్ లైన్, గేట్ వాల్స్ పనులు త్వరగా పూర్తి చేయాలని, గ్రామ పరిధిలో అవసరమైన రహదారులు వాటి ఎస్టిమేషన్లు గురించి చర్చించారు. అలాగే NREGS పనులు వాటి పురోగతిపై చర్చించారు. నిధులను పూర్తి స్థాయిలో ఉపయోగించి పనులను చేపట్టాలని అన్నారు. గ్రామం లో పోస్ట్ ఆఫీస్ కు గది ఏర్పాటు చేయాలని వారన్నారు. అనుకున్న సమయానికి పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని మీడియా ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు రామారావు ముదిరాజ్, భాస్కర్ రెడ్డి, ఏఈలు వెంకటరెడ్డి, పరమేష్, మాజీ వార్డు సభ్యులు సుధాకర్, నర్సింగ్ ముదిరాజ్, గ్రామ కార్యదర్శి, బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## కొత్త కృష్ణ వాటర్ పైపులైన్ల పనులను ప్రారంభించిన కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్

**మహేశ్వరం, ఫిబ్రవరి 20, (ప్రజా కలం)**

మహేశ్వరం నియోజకవర్గ పరిధి బడంగ్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ 9వ డివిజన్ గ్రీన్ హెూమ్స్ కాలనీ లో రోడ్ నెం 10 నుంచి కొత్త కృష్ణ వాటర్ పైపులైన్ల పనులను కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, బడంగ్పేట్ నగర పంచాయతీ మాజీ వైస్ చైర్మన్ మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిగురింత నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు సుబాన్ యాదవ్, శ్రీరామ్ రెడ్డి,బంగారి అశోక్, చల్మరెడ్డి,కాలనీ జనరల్ సెక్రటరీ సునీల్, జాయింట్ సెక్రటరీ కిష్టయ్య, ట్రెజరీ అభిషేక్,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సిరిపురం యాదయ్య త్యాగం మరువలేనిది

### సిరిపురం యాదయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కొత్త మనోహర్ రెడ్డి



**మహేశ్వరం ఫిబ్రవరి 20, (ప్రజా కలం)**

సిరిపురం యాదయ్య త్యాగం మరువలేనిదని మహేశ్వరం కంటేస్టేడ్ ఎమ్మెల్యే కొత్త మనోహర్ రెడ్డి అన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమ అమర వీరుడు సర్దార్ సిరిపురం యాదయ్య గారి 14 వ వర్ధంతి సందర్భంగా వారి త్యాగాన్ని స్మరించుకుంటూ మహేశ్వరం నియోజకవర్గం కంటేస్టేడ్ ఎమ్మెల్యే కొత్త మనోహర్ రెడ్డి కొత్తపెట్ చౌరస్తా లో ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో పాల్గొని సిరిపురం యాదయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.కార్యక్రమంలో సిలివేరు వెంకట్ కుమార్, ప్రకాష్ గౌడ్, శివ ప్రసాద్ గౌడ్, దుసకంటి రవి, చమకూర రాజు, శ్యామ్ సుందర్ గౌడ్, కే వి గౌడ్, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిరిపురం యాదయ్య విగ్రహానికి నివాళులర్పించిన మహేశ్వరం మాజీ శాసనసభ్యుడు తీగల కృష్ణారెడ్డి

**మహేశ్వరం ఫిబ్రవరి 20, (ప్రజా కలం)**

తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు మహేశ్వరం నియోజకవర్గం నాగారం గ్రామవాసి సిరిపురం యాదయ్య 14వ వర్ధంతి సందర్భంగా మహేశ్వరం మాజీ శాసనసభ్యుడు తీగల కృష్ణారెడ్డి కొత్తపేట చౌరస్తాలోని సిరిపురం యాదయ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తీగల కృష్ణారెడ్డి మాట్లాడు తూ మలిదశ ఉద్యమంలో ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ కోసం పోరాడి అమరుడైన సిరిపురం యాదయ్య 14వ వర్ధంతిని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న వెంకట్ గౌడ్ ను తీగల కృష్ణారెడ్డి అభినందించారు. ఎంతోమంది ఉద్యమకారుల



ఫలితంగానే ఈరోజు తెలంగాణ ఆవిర్భవించింది ఉద్యమకారులను గుర్తించి సొంత ఇల్లు ఇచ్చి వారిని అన్ని విధాల ఆదుకునేలాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఉద్యమకారుల సమస్యపై వారితో మాట్లాడుతానని తీగల కృష్ణారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు ముద్ద గోనిరామ్మోహన్ గౌడ్ తెలంగాణ మాలల ఐక్యవేదిక వ్యవస్థాపకుడు బెరా బాలకిషన్, వినయ్ కుమార్ ఉపేంద్ర యాదవ్ ధనరాజు గౌడ్ పలువురు ఉద్యమకారులు ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐటి శాఖ మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు ను మర్యాదపూర్వకంగా కలిసిన కందుకూరు మండల కో -ఆర్డినేటర్ యండి అఫ్జల్ బేగ్

**మహేశ్వరం ఫిబ్రవరి 20, (ప్రజా కలం)**

కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఐటి శాఖ మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రిని కందుకూరు మండల కో -ఆర్డినేటర్ యండి అఫ్జల్ బేగ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు చల్ల నర్సింహా రెడ్డి గార్లను ప్రచార కమిటీ సభ్యులు ఏనుగు జంగారెడ్డి, కందుకూరు మండల్ మాజీ అధ్యక్షులు సభవత్ కృష్ణ నాయక్, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాణా ప్రతాప్ రెడ్డి,మండల్ కో -ఆర్డినేటర్ యండి అఫ్జల్ బేగ్, సీనియర్ నాయకులు ఢిల్లీ శ్రీధర్, బూత్ అధ్యక్షులు బుక్క పాండు రంగా రెడ్డి, వత్తుల నారాయణ, బుక్క మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## దేవాలయ భూములు ఆక్రమిస్తే

# కఠిన చర్యలు తప్పవు

### -దేవాలయ భూముల పరిరక్షణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ అనిత



కడ్తాల్, మహేశ్వరం, ఫిబ్రవరి 20, (ప్రజా కలం)

దేవాలయ భూములను ఆక్రమించిన లేదా దేవాలయ భూములలో నిర్మాణాలు చేయాలని ప్రయత్నించిన అట్టి వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని దేవాలయ భూముల పరిరక్షణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ అనిత హెచ్చరించారు. మంగళవారం కడ్తాల్ గ్రామ పంచాయతీ పరిధిలో శ్రీశ్రీశ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయ భూముల అన్యాక్రాంతంపై సర్వే నిర్వహించారు.

సర్వేనెంబర్ 125,130 లలో సర్వే నిర్వహించి హద్దులను నిర్ధారించారు. మరో రెండు రోజులలో సర్వేనెంబర్ 120 లో హద్దులు నిర్ధారిస్తామని తెలిపారు. హద్దులు నిర్ణయించిన భూములలో దేవాలయానికి సంబంధించి ప్రభుత్వ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. దేవాలయ భూముల నుండి ప్రైవేటు వ్యక్తులు ఏర్పాటు చేసుకున్న రోడ్డును తొలగించారు. దేవాలయ భూములలో ఏర్పాటుచేసిన హద్దులను, హెచ్చరిక బోర్డులను తొలగించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ తహసీల్దార్లు హరిత, విజయలక్ష్మి, ఈవోలు మోహన్ రావు, స్నేహలత, ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహా రెడ్డి, దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఆంజనేయులు, డైరెక్టర్ చేగూరి వెంకటేష్, గ్రామ పెద్దలు గూడూరు శాయి రెడ్డి, మల్లేష్ గౌడ్, భీక్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ, విద్యా, వైద్య సమస్యలను పరిష్కరించాలి

### -కడ్తాల్ జడ్పిటిసి దశరథ్ నాయక్




మహేశ్వరం, ఫిబ్రవరి 20, (ప్రజా కలం)

జిల్లా పరిషత్ లో జరిగిన జనరల్ బాడీ మీటింగ్ లో జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ కడ్తాల్ మండలంలో ఉన్న అనేక సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని సూచించారు. జిల్లాలో ఏ మండలంలో లేని సమస్యలు ఒక్క కడ్తాల్ మండలంలో అధికంగా ఉన్నాయని తెలిపారు. ధరణి వెబ్సైట్ వల్ల రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తమ ప్రభుత్వం రాగానే ధరణి వెబ్ సైట్ ను బంగాళాఖాతంలో కలిపేస్తామన్న ప్రభుత్వం ఇప్పుడు కడ్తాల్ మండలంలో అనేకమంది రైతుల భూముల సమస్య పరిష్కారానికి ఎదురుచూస్తున్నారని తెలిపారు. మండలంలో చాలామంది రైతుల భూములు నిషేధిత జాబితాలో ఉన్నాయని వాటిని నిషేధిత జాబితా నుంచి తొలగించి రైతులకు పట్టాలు అందించాల్సిందిగా మంత్రి శ్రీధర్ బాబుతో పాటు కలెక్టర్ను కోరారు. అలాగే ఫార్మసిటీ కడ్తాల్ మండలంలో భూముల భూ సేకరణ చేయలేదని అది చేసినట్లుగా మండల పరిధిలో ఉన్న భూములను రెవెన్యూ రికార్డులో బ్లాక్ లిస్టులో పెట్టారని ఆ బ్లాక్ లిస్టులో ఉన్న భూములను తొలగించి రైతులకు న్యాయం చేయాలని సూచించారు. అలాగే మండలంలో ఉన్న కస్తూరి భవనం లేక విద్యార్థినులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వెంటనే భవన నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నూతనంగా ఏర్పడిన కడ్తాల్ మండలంలో వైద్య ఆరోగ్య సమస్యలతో రోగులకు ఇబ్బంది కాకుండా గత ప్రభుత్వం మంజూరు చేసిన 30 పడకల ఆసుపత్రి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. గత ప్రభుత్వం అనేక తండాలకు గ్రామపంచాయతీలకు బీటి రోడ్లు మంజూరు చేసిందని ఆ పనులను యుధావిధిగా పూర్తి చేయాలని సూచించారు.



## సిరిపురం యాదయ్య సమాధి వద్ద నివాళులు అర్పించిన తెలంగాణ ఉద్యమకారుడు దిద్దల అశోక్ కుమార్



మహేశ్వరం ఫిబ్రవరి 20, (ప్రజా కలం)

సిరిపురం యాదయ్య 14వ వర్ధంతి సందర్భంగా సిరిపురం యాదయ్య సమాధి వద్ద తెలంగాణ ఉద్యమ కారుడు దిద్దల అశోక్ కుమార్ నివాళులు అర్పించారు.సిరిపురం యాదయ్య త్యాగం మరువలేనిదని ఆయన అన్నారు. ఆయన త్యాగం వల్లనే తెలంగాణ సాధించుకోవడం జరిగిందన్నారు.

## బిసి కమిషన్ చైర్మన్ కృష్ణమోహన్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు కే కోటేశ్వరరావు



హైదరాబాద్ ఫిబ్రవరి 20, (ప్రజా కలం)

తెలంగాణ అసెంబ్లీలో కుల గణన తీర్మానం ప్రవేశపెట్టడంలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ బిసి కమిషన్ చైర్మన్ వకులభరణం కృష్ణమోహన్ రావు ని కలిసిన భారతీయ ఓబీసీ సమాఖ్య జాతీయ అధ్యక్షులు ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు కే కోటేశ్వరరావు (కేకేఆర్) ప్రత్యేక అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు

### మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహా రెడ్డి

**కడ్తాల్, రంగారెడ్డి, ఫిబ్రవరి 20, (ప్రజా కలం )**

కడ్తాల్ శ్రీశ్రీశ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి వేద పండితులు శ్రీ వెంకటేశ్వర శర్మ పర్యవేక్షణలో బ్రహ్మోత్సవాల మొదటిరోజులో భాగంగా స్వస్తి పుణ్యాహవాచనము, విశ్వక్సేన పూజ, అఖండ దీపారాధన, ధ్వజారోహణము, అంకురార్పణ కార్యక్రమాలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల మొదటి రోజు కార్యక్రమాలలో భక్తులు పెద్ద సంఖ్యలో



పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ,అభివృద్ధి కమిటీ చైర్మన్ వేణుగోపాల్, ఆంజనేయులు,ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహా రెడ్డి,గ్రామ పెద్దలు గోపాల్ రెడ్డి,జయిందర్ రెడ్డి,యాదయ్య గౌడ్,సాయి రెడ్డి,రఘుపతి రెడ్డి, మోహన్ రెడ్డి,చేగురి వెంకటేష్, శ్రీధర్,మల్లేష్ గౌడ్, శ్రీరాములు, దేవాలయ భూముల పరిరక్షణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ అనిత, దేవాదాయ శాఖ తహసీల్దార్లు హరిత, విజయలక్ష్మి, ఈవో మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మార్పు కోరిన ప్రజలకు మార్పు చేపట్టే బాధ్యత మా పైన ఉంది

### జిల్లా ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న జిల్లా ఇంఛార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అనితా హరనాథ్ రెడ్డి



మహేశ్వరం ఫిబ్రవరి 20, (ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశానికి విచ్చేసిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ, జిల్లా ఇంఛార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి కి, శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, ఈర్లపల్లి శంకర్ లకు జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ అనితా హరనాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శశాంక పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ అనితా హరినాథ్ రెడ్డి అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది.జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశమునకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొదటి జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం నిర్వహించడం జరుగుతున్నదని అన్నారు. మార్పు కోరిన ప్రజలకు మార్పు చేపట్టే బాధ్యత మా పైన ఉంది మార్పులో భాగంగా అనేక మార్పులు పరిపాలనలో కూడా తీసుకువచ్చే విధంగా ఒక కార్యాచరణ తీసుకు రావాలని అధికారులకు సూచిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో జనవరి మాసంలో వారం రోజుల పాటు ఆరు గ్యారెం టీలకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణలో పని చేసిన అధికారులందరికీఈ సందర్భంగా మంత్రి అభినందనలు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంలో ఇప్పటి వరకు 15 కోట్ల జీరో టిక్కెట్ లను అందించడం జరిగింది అని అన్నారు. ఈ అంశంపై ఆర్టీసీ వారికి కృతజ్ఞతలు తెలిపామని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద 5 లక్షల రూపాయల నుంచి 10 లక్షల రూపాయల వరకు పెంచడం జరిగిందని తెలిపారు. త్వరలో 200 యూనిట్లు కరెంట్, గ్యాస్ సిలిండర్ పథకాలు అమలు చేయుడం జరుగుతుందని అన్నారు.ఎజెండా అంశాలపై జడ్పీ చైర్ పర్సన్ అనితా హరినాథ్ రెడ్డి చర్చను ప్రారంభించారు. ఎజెండా అంశాల వారీగా ఉన్న సమస్యలను పరిష్కరించుటకు సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు.మిషన్ భగీరథ శాఖపై మంత్రి చర్చిస్తూ ముఖ్యంగా వేసవి సీజన్ ప్రారంభం అవుతున్న దృష్ట్యా, తాగు నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ నీటి ఎద్దడి ఉత్పన్నం కాకుండా, ఇంటింటికి రక్షిత మంచినీరు సరఫరా జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు.అవసరమైనచోట పైప్ లైన్ లీకేజీల మరమ్మత్తులు వంటి ప్రతి అంశంపై దృష్టి సారించాలన్నారు. గ్రామాల్లో అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని నీటి సమస్యను పరిష్కరించాలని అన్నారు. నీటి ఎద్దడిని శాశ్వతంగా పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. విద్యాశాఖ పై చర్చిస్తూ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరారు. ఉపాధ్యాయల కొరత లేకుండా చేస్తామని, మార్చి 18వ తేది నుండి పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికలు రూపొందించడం జరుగుతుంది అని విద్యశాఖ అధికారి అన్నారు.వైద్య ఆరోగ్య శాఖ పై చర్చిస్తూ రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ప్రతి పేదవాడికి అన్ని రకాల వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరారు. జిల్లాలో బస్తీ దవాఖానాల ద్వారా ప్రజలకు వైద్యం అందిస్తున్నామని తెలిపారు. ఆరోగ్య మహిళా ద్వారా ప్రతి మంగళవారం కేవలం మహిళలకు పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం అందిస్తున్నామని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్, సంబంధిత సిబ్బంది లేకపోవడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఖచ్చితంగా డాక్టర్ మరియు సంబంధిత సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. అధికారులు స్పందిస్తూ ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఖచ్చితంగా డాక్టర్ సంబంధిత సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు వైద్యం అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా పంచాయతీ శాఖ, మైనింగ్ శాఖ,వ్యవసాయ శాఖ, సంక్షేమ శాఖ, విద్యుత్ శాఖ, వివిధ శాఖలకు సంబంధించి సమీక్షించారు. ఆయా శాఖలకు చెందిన జిల్లా అధికారులు జిల్లా పరిషత్ సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు తెలియజేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, షాద్ నగర్ శాసన సభ్యులు ఈర్లపల్లి శంకర్, జిల్లా కలెక్టర్ కె.శశాంక, జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ కృష్ణ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు, జెడ్పీటీసీలు ఎంపిపిలు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com